## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:212 | శనివారం ఫిబ్రవరి 28, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మా పెళ్లి విందుకు రండి

**మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట**



2లో..

## జీవిత ఖైదు విధించిన జడ్జికి బెదిరింపులు



ఓ కేసులో జీవితఖైదు విధించినందుకు న్యాయమూర్తిపై ఇద్దరు ఖైదీలు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్ (ఖ్రా)లోని బిజ్‌నోర్‌లో చోటుచేసుకుంది. 2024లో ఓ వ్యక్తిని కారుతో ఢీకొట్టి హత్య చేసిన కేసుపై బిజ్‌నోర్ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి జస్టిస్ నిజేంద్రకుమార్ గురువారం విచారణ జరిపారు. ఇందులో నిందితులుగా తేలిన జైదీప్, పింటు చౌహాన్ అనే ఇద్దరు వ్యక్తులకు జీవిత ఖైదు విధిస్తున్నట్లు తీర్పు వెలువరించారు. న్యాయమూర్తి ఈ ప్రకటన చేయగానే నిందితులు ఆగ్రహంతో ఊగిపోతూ.. ఆయనపై బెదిరింపులకు దిగారు. మీ ఇల్లు ఎక్కడో తెలుసని.. విడిచిపెట్టేది లేదని అన్నారు. దీంతో జడ్జికి రక్షణ పెంచినట్లు పోలీసులు తెలిపారు.

## ఢిల్లీ మద్యం కేసు..

**కేజ్రీవాల్, కవితకు భారీ ఊరట**





2లో..

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి


- కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
- హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు
- అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు.

టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.



## మంత్రి లోకేష్ ఆత్మీయ విందు



- కర్నూలు, నరసరావుపేట ప్రజాప్రతినిధులకు ఆత్మీయ విందు
- ఉండవల్లిలో కూటమి నేతల కుటుంబాలతో సమ్మేళనం
- నియోజకవర్గాల అభివృద్ధి పనులపై ప్రత్యేక నివేదిక
- మహిళలకు పట్టుచీరలు బహుకరించిన మంత్రి
- ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన డిన్నర్ మీటింగ్

2లో..

## బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం




- జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం
- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం

## రాష్ట్రంలో కాంగ్రెస్

**ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే**



2లో..


పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్

## చిన్న వెంకన్న ఆలయంలో అధికారులు తీరు మార్చుకోవాలి ?

ఈ దేవాలయానికి కమిషనర్ ఆర్డర్ పనిలేదు.?
చిన్న వెంకన్న దేవస్థానంలో నూతన పాలక మండలి ఎప్పుడో?

2లో

**దేవస్థానంలో అటకెక్కిన అంతర్గత బదిలీలు. ?**








2లో..

## సుపోషణ్ అభియాన్‌లో ఏపీకి ప్రథమ స్థానం

- సుపోషణ్ అభియాన్‌లో ఏపీకి ప్రథమ స్థానం
- అంగన్వాడీల కృషి వల్లే జాతీయ గుర్తింపు
- సింగిల్ యాప్ అమలుతో హాజరు పెంపు

9 డిమాండ్ల అమలు చేసిన ప్రభుత్వం

## డీఎంకేలో చేరిన మాజీ సీఎం పన్నీర్ సెల్వం



### పన్నీర్ సెల్వాన్ని ఆలింగనం చేసుకున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడులో దివంగత ముఖ్యమంత్రి జయలలితకు నమ్మినబంటు, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్ సెల్వం తన మద్దతుదారులతో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో శుక్రవారం డీఎంకేలో చేరారు. జయలలిత మరణానంతరం ఎడప్పాడి పళనిసామితో ఏర్పడిన ఆధిపత్య పోరు కారణంగా 2022లో పార్టీ నుంచి పన్నీర్ సెల్వం బహిష్కరణకు గురయ్యారు. ఆయన్ను మళ్లీ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదని పళనిసామి తెగేసి చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం డీఎంకే ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో ఒ.పన్నీర్ సెల్వం, ఆయన కుమారుడు, మాజీ ఎంపీ రవీంద్రనాథ్ కుమార్, ఎమ్మెల్యే అయ్యప్పన్, ఇతర మద్దతుదారులు డీఎంకేలో చేరారు. తర్వాత తమ ఎమ్మెల్యే పదవులకు ఒ.పన్నీర్ సెల్వం, అయ్యప్పన్ రాజీనామా చేస్తూ శాసనసభ కార్యదర్శికి లేఖలు అందించారు. జయలలిత ముఖ్యమంత్రిగా కొనసాగలేని రెండు సందర్భాల్లో (2001, 2014), ఆమె మరణానంతరం మరోసారి మొత్తం మూడుసార్లు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. జయలలిత మరణానంతరం పార్టీ సమన్వయకర్తగానూ వ్యవహరించారు.

## డీఎంకేలో చేరిన మాజీ సీఎం పన్నీర్ సెల్వం

### తమిళనాట అనూహ్య రాజకీయ పరిణామం

### పన్నీర్ సెల్వాన్ని ఆలింగనం చేసుకున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడులో దివంగత ముఖ్యమంత్రి జయలలితకు నమ్మినబంటు, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్ సెల్వం తన మద్దతుదారులతో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో శుక్రవారం డీఎంకేలో చేరారు. జయలలిత మరణానంతరం ఎడప్పాడి పళనిసామితో ఏర్పడిన ఆధిపత్య పోరు కారణంగా 2022లో పార్టీ నుంచి పన్నీర్ సెల్వం బహిష్కరణకు ఎన్సీఈఆర్టీ వివాదాస్పద పాఠ్యపుస్తకంపై సంపూర్ణ నిషేధం

న్యాయవ్యవస్థను కించపరిచే అంశాలను మరే రూపంలోనూ వ్యాప్తి చేయరాదు

సుప్రీంకోర్టు సీజేఐ ధర్మాసనం ఆదేశం

వివాదాస్పద పాఠ్యాంశంపై క్షమాపణలు తెలిపిన కేంద్రం

దిల్లీ: న్యాయవ్యవస్థ గౌరవ, మర్యాదలను దెబ్బతీసేలా పాఠ్యపుస్తకంలో అధ్యాయాన్ని చేర్చడం తమను తీవ్ర నిర్ఘాంతపరిచిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. దీనికి బాధ్యులెవరో తేల్చాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు అధినేతగా తనపై ఉందని, లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని తెలిపారు. వారిని వదిలిపెట్టబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) ప్రచురించిన 8వ తరగతి సాంఘిక శాస్త్రం కొత్త పాఠ్యపుస్తకంపై సంపూర్ణ నిషేధం విధిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం ఆదేశాలిచ్చింది. 'న్యాయవ్యవస్థలో అవినీతి' అనే అధ్యాయాన్ని చేర్చిన 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్'(వాల్యూమ్-2) పాఠ్యపుస్తకం ప్రతులన్నింటినీ వెంటనే జప్తు చేయాలని, డిజిటల్ వ్యాప్తినీ అడ్డుకోవాలని, ఏ రూపంలోనూ పునర్ముద్రించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. వివాదాస్పద పాఠ్యపుస్తకంపై విచారణను సుమోటోగా చేపట్టిన ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీ సభ్యులుగా ఉన్నారు. వివాదాస్పద అధ్యాయంలోని అంశాలను మారు శీర్షికలతో మరో రూపంలో లేదా ప్రత్యామ్నాయ విధానాల్లో ప్రచురించాలని యత్నించినా, వ్యాప్తిలోకి తీసుకొచ్చినా కోర్టు ధిక్కరణ చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ధర్మాసనం హెచ్చరించింది. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా పాఠ్యాంశాన్ని రూపొందించిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోరాదో వివరించాలని ఆదేశిస్తూ ఎన్సీఈఆర్టీ డైరెక్టర్, కేంద్ర విద్యాశాఖ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ బుధవారం ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానం... పాఠ్యపుస్తకంలో ఏయే అంశాలున్నాయో పునఃపరిశీలించకుండానే బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా, కోర్టును ధిక్కరించేలా ఉందని మండిపడింది. పాఠ్యపుస్తక రూపకల్పన, వివాదాస్పద అధ్యాయం చేర్చడానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలు, ఎన్సీఈఆర్టీ సమావేశం వివరాలు, బాధ్యులైన కమిటీ సభ్యుల పేర్లు, అర్హతల సమాచారాన్ని అందజేయాలని ఆదేశించింది. పాఠ్యపుస్తకం అంశాన్ని బాధ్యతాయుతంగా, సకాలంలో తమ దృష్టికి తెచ్చిన మీడియాకు ధర్మాసనం కృతజ్ఞతలు తెలిపింది.

### ఆ పుస్తకాలను వెనక్కి తీసుకున్నాం: సొలిసిటర్ జనరల్

కేంద్ర ప్రభుత్వం తరఫున గురువారం విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా భేషరతుగా క్షమాపణలు తెలిపారు. వివాదాస్పద పాఠ్యపుస్తకం ప్రతులు 32 మాత్రమే మార్కెట్‌లోకి వెళ్లాయని, వాటిని వెనక్కి రప్పించినట్లు ధర్మాసనానికి వివరించారు. మిగిలిన వాటిని పంపిణీచేయబోమన్నారు. వివాదాస్పద పాఠ్యపుస్తకంపై ఎన్సీఈఆర్టీ ఇప్పటికే క్షమాపణలు చెప్పింది. పాఠ్యపుస్తకాన్ని అధికారిక వెబ్‌సైట్ నుంచి తొలగించింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో.. బాధ్యులను గుర్తించే కసరత్తును చేపట్టింది.

### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: ధర్మేంద్ర ప్రధాన్

పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై పూర్తి గౌరవం ఉందన్నారు.

### ఆరెస్సెస్ పాత్రపై విచారణ జరపాలి: కాంగ్రెస్

పాఠ్యపుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం సరైనదేనని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా పాఠ్యపుస్తకాల రూపకల్పనలో 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' (ఆరెస్సెస్) ప్రమేయంపై, సాగించిన కుట్రపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

### న్యాయవ్యవస్థ కృషి ప్రస్తావనే లేదు

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కుల పరిరక్షణకు న్యాయవ్యవస్థ చేస్తోన్న గణనీయమైన కృషిని పాఠ్యాంశంలో చేర్చనేలేదని ధర్మాసనం ఆక్షేపించింది.

# మంత్రి లోకేష్ ఆత్మీయ విందు

మొదటిపేజీ తరువాయి

కర్నూలు, నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గాల కూటమి ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులకు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ విందు ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధుల మధ్య బంధం, వారి కుటుంబాల మధ్య కూడా అనుబంధంగా ఏర్పడటానికి ఈ ఆత్మీయ సమ్మేళనం వేదికైంది. ఈ ఆత్మీయ కలయిక ఫ్యామిలీ గెట్ టుగెదర్ ని తలపించింది. నేతల కుటుంబసభ్యులు పరస్పరం పరిచయం చేసుకుని సరదా సంభాషణలతో ఆహ్లాదకర వాతావరణంలో గడిపారు. పొలిటికల్ లైఫ్ నుంచి కాస్త రిలీఫ్ గా ఈ డిన్నర్ మీటింగ్ సాగింది. పిల్లల చదువులు, వారి కెరీర్ గురించి మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం నేతలు ఇచ్చిన దరఖాస్తులలో పరిష్కారం అయినవి, పరిశీలనలో ఉన్నవి తెలియజేసే నివేదికను నేతలకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళామణులకు మంగళగిరి పట్టుచీరలు బహుకరించారు. విందు ముగిశాక గేటు వరకూ వెళ్లి అందరికీ ఆత్మీయ వీడ్కోలు పలికి సాగనంపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి కర్నూలు, నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి కుటుంబసభ్యులతో హాజరయ్యారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్టాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆలయాన్ని సందర్శించిన మంత్రి.. ఆలయ పరిసరాలను పరిశీలించి శుభ్రత, నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల పాటు ఆలయానికి సంబంధించిన రికార్డులను మంత్రి పరిశీలించారు. అమ్మవారికి చెందిన డిపాజిట్లు, బంగారం, వెండి ఆభరణాల వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు.

# చిన్న వెంకన్న ఆలయంలో అధికారులు తీరు మార్చుకోవాలి ?

మొదటిపేజీ తరువాయి

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 27 రమేష్ ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉద్యోగులు ఒకే చోట ఎక్కువగా కాలం పనిచేస్తే అక్రమాలు చేసే అవకాశం ఉందని కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం ప్రతి 3 నెలలకు ఒకసారి లోకల్ గా బదిలీలు చేయమని ఉత్తర్వులు జారీ చేశారు. కానీ 8నెలలు కావస్తున్న పట్టించుకోని ఆలయ ఉన్నతాధికారులు ఇష్టం లేని వారిని కొంతమందిని మాత్రం డ్యూటీలు మారుస్తూ కావలసిన వారిని మాత్రం వారికి కావాల్సిన స్థానంలోనే ఏళ్ల తరబడి కుర్చీలకు అతుక్కునేలా చేస్తున్నారు.

ఇక్కడ కమిషనర్ వారు జీవో పక్కన పెట్టారు. 11వ తేదీ హోం గార్డ్ భక్తుల దగ్గర నుండి డబ్బులు తీసుకుని దర్శనాల పేరుతో భక్తుని మోసగిస్తూ సీసీ కెమెరాలు దృశ్యాలు రికార్డ్ అయినవి దీనికి ఆలయానికి అధికారులు ప్రత్యేక అధికారులు స్థానాలు మార్పులు చేశారు. ఇది అలా ఉండగా తాజాగా మరొకటి వెలుగులోకి వచ్చింది

20వ తారీకు మచిలీపట్నం ఒక భక్తుడు అంతరాలయశీ 500 రూపాయల టికెట్లు కొనుగోలు చేశారు.అయితే ఆ నలుగురు భక్తులు స్వామివారి అంతరాలయ దర్శనానికి పంపించకుండా సిబ్బంది పక్కదారికి మళ్ళించారు.

అయితే ఆ భక్తుడు ఇదేమిటి నేను టిక్కెట్టు తీసుకున్నాను ఫోటో కాల్ ఆఫీస్ వద్ద ప్రశ్నించుగా మళ్లీ ఆ భక్తులని అంతరాలయ దర్శనానికి పంపించారు. కానీ నాలుగు టికెట్లు స్కానింగ్ చేయకుండా పంపించారు.ఆరోపణ వచ్చినప్పటికీ కూడా దొడ్డి దారిన శ్రీవారి దర్శనాలు పేరుతో భక్తులని మోసగిస్తున్నారని మరికొన్ని ఆరోపణలు ఏదేమైనా సరే అధికారులు పూర్తిగా ఆలయం పై అధికారులు దృష్టి పెట్టి సిబ్బందిని డ్యూటీలు మార్చినట్లయితే అటువంటి జరగవు అని భక్తులు కోరుతున్నారు. అంతరాలయ దర్శనానికి వచ్చే భక్తులకు అర్చకులు గోత్రనామాలు కూడా చదవకుండా పంపిస్తున్నారని మరి కొంతమంది భక్తులు నుండి ఆరోపణ వస్తున్నాయి. ఆలయంలో ఎవరైనా చిన్న చిన్న తప్పులు చేసినప్పటికీ కొన్ని రోజులు డ్యూటీ ఆపి మళ్ళీ వాళ్ళ విధుల్లోకి తీసుకుంటున్నారు.అయితే ఆలయానికి డ్యూటీ ఎక్కించాలంటే ఆలయంలో ఓ ప్రత్యేక అయ్యగారు మాత్రం సంభావన ఇచ్చినట్లయితే వారు ఏ తప్పు చేసిన మళ్లీ డ్యూటీ ఎక్కిస్తారని మరికొన్ని ఆరోపణ ఏదేమైనా సరే ఎవరు డ్యూటీ మానితే అయ్యగారికి సంభావన కాయం ఏదైనా సరే ఇక్కడ ఆలయం అధికారులు సిబ్బందిపై డ్యూటీ మార్చితే ఇటువంటి జరక్కుండా ఉంటాయని మరి కొంతమంది భక్తులు ఆరోపిస్తున్నారు. అయితే డ్యూటీ ఎక్కిన వారు సొమ్మును రికవరీ అవుతుందా లేదా వాళ్ల మీద క్రమశిక్షణ చర్యలు తీసుకున్న తర్వాత రికవరీ అయిన సొమ్మును ఆలయానికి అప్పచెబుతున్నారా లేదా పక్కదారి పట్టిస్తున్నారని వేచి చూడాలా అయితే ఈ ఆలయం పై కమిషనర్ దృష్టి పెట్టినట్లయితే ఇటువంటి జరగవని భక్తులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# మా పెళ్లి విందుకు రండి

మొదటిపేజీ తరువాయి

గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసెప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# దిల్లీ మద్యం కేసు..

## కేజ్రీవాల్, కవితకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

మద్యం కుంభకోణం కేసు (ణవశ్రీష్ట్రఱ వఞఎఱంవ జూశీశ్రీఱఎఎ ఝంవ)లో దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ (ూతీజఱఱఅ ఖవయితీఱఝశ్రీ), మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత (ఝజఝ)కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది.ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.

కేసు ఏమిటంటే?

దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ ఎంపీ కవిత (ఝజఝ)లను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.

# సుపోషణ్ అభియాన్‌లో ఏపీకి ప్రథమ స్థానం

మొదటిపేజీ తరువాయి

**జీతాల పెంపుతో అంగన్వాడీలకు లబ్ధి**

**సమస్యలు పరిష్కరిస్తాం, ఆందోళన విరమించండి**




దేశవ్యాప్తంగా నిర్వహించిన సుపోషణ్ అభియాన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందని, రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రకటించారు. ఈ విజయం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల కృషి వల్లే సాధ్యమైందని ఆమె కొనియాడారు. రాష్ట్రంలోని 76 గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా అత్యధిక అవార్డులు సాధించగా, ప్రతి పంచాయతీకి రూ.1 లక్ష నగదు బహుమతి అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 70 శాతం ఉన్న పిల్లల హాజరు, ప్రస్తుత ప్రభుత్వ కృషితో 96 శాతం కి చేరిందని మంత్రి తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలు కోరిన 9 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 55,745 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సూపర్వైజర్లకు రూ.75 కోట్లతో 5జీ మొబైల్ ఫోన్లు పంపిణీ చేస్తున్నామని, సింగిల్ యాప్ విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని మంత్రి వివరించారు. రిటైర్మెంట్ గ్రాట్యుటీని పెంచినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆందోళన చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆందోళన విరమించాలని, అంతా మంచే జరుగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్‌ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం

# డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి.

**●జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27





ఎల్లారెడ్డిపేటరోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

ఈవైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి,అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు,మందులు అందజేశారు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు

దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు

వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈసందర్భంగా ఎస్పీ అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి,డాక్టర్ అభినయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి,లక్ష్మణ్ సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు

# నారాయణపూర్ నిర్వాసితులకు అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**●రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కార్యాలయంలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**●నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు పరిహారం కోసం రూ. 20 కోట్లు మంజూరు చేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే**



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తిచేసి, భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో తనకున్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. నారాయణపూర్ రిజర్వాయర్ భూ సేకరణ చేసి, నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నారాయణపూర్ భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి ఇప్పటికే ప్రభుత్వం నుండి రూ. 23.50 కోట్లను మంజూరీ చేయించారు. శుక్రవారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని మరోసారి హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ పరిహారం కోసం మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పరిహారం మంజూరుకు మొత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం, పాలకులు నారాయణపూర్ ముంపు బాధితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకొని వారికి న్యాయం చేస్తామని తెలిపారు. కాగా పరిహారం మంజూరుకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 27, 2026 :





ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల, జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాల (బాలికలు) లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, సరైన వెలుతురు, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక అధికారి సరితతో కలిసి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి నిత్యవసర సామాగ్రి నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు సాఫీగా జరగాలి...

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 27( జన సముద్రం న్యూస్):-



ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు శుక్రవారం నర్సాపూర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జరుగున్న పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని,విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు త్రాగునీరు, విద్యుత్ సరఫరా,అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బస్టాండ్ ముందు ఆర్టీసీ బస్సుల రాంగ్ రూట్ ప్రయాణం





**●ఆపోజిట్ వేలో బస్సుల రాకపోకలతో ప్రజలకు ఇబ్బందులు**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 27 (జనసముద్రం): ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ పరిధిలో ట్రాఫిక్ అవ్యవస్థ రోజురోజుకు పెరుగుతూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. ముఖ్యంగా కరీంనగర్ వైపు నుండి వచ్చి బస్టాండ్‌లోకి ప్రవేశించే కొన్ని బస్సులు నిర్దేశిత మార్గాన్ని పాటించకుండా ఆపోజిట్ వేలోనే ప్రయాణిస్తూ హనుమకొండ వైపు వెళ్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ట్రాఫిక్ నిబంధనలను విస్మరించి బస్సులు రాకపోకలు సాగించడం వల్ల బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న దుకాణదారులు, ప్రయాణికులు, అలాగే ఇతర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆపోజిట్ వేలో బస్సులు రావడం కారణంగా తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో పరిస్థితి మరింత దిగజారుతోందని వ్యాపారులు చెబుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ పరిధిలో స్పష్టమైన మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ పోలీసులను నియమించడం, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి బస్టాండ్‌లో ట్రాఫిక్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు జంగాల పెంటయ్య యాదవ్ వారి వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించరు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27



మల్కాజిగిరి నియోజకవర్గం మీర్జాలగూడలో స్వాతంత్ర్య సమరయోధుడు జంగాల పెంటయ్య యాదవ్ వారి విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది ఆయన పుత్రుడు జంగాల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ

సమాజం కోసం, దేశం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత.స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు యాదవ సంఘం నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు ?ఆయన సేవలను స్మరించుకోవడం స్వాతంత్ర్య పోరాటంలో మరియు నిజాం వ్యతిరేక పోరాటంలో ఆయన చేసిన సాహసోపేతమైన పనులను నెమరువేసుకొవలి ?నేటి యువతకు ఆయన జీవితం ఒక స్ఫూర్తి అని, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది ఇందులో పాల్గొన్న వారు

రామారావు యాదవ్ క్రాంతి యాదవ్

సంతోష్ రాందాస్ (ఉద్యమకారుడు)

శ్రీరామ్ యాదవ్ రషీద్ జంగాల వెంకటేష్ యాదవ్ జంగాల శివశంకర్ యాదవ్ శ్రీలత విజయలక్ష్మి వసంత మాధవి జానకి మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# స్వాతంత్ర సమరయోధుడు జంగాల పెంటయ్య యాదవ్ వర్ధంతి సందర్భంగా మీర్జాలగూడలో ఘన నివాళులు...

మేడ్చల్ మల్కాజ్‌గిరి, 27 ఫిబ్రవరి , జనసముద్రం న్యూస్



దేశ స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన జంగాల పెంటయ్య యాదవ్ 19వ వర్ధంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు జంగాల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయుల సేవలను తరతరాలకు చాటి చెప్పడం మన బాధ్యత అని అన్నారు. తమ తండ్రి ఆశయాలను నిలబెట్టేందుకు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. యువత దేశభక్తి, సేవా భావం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రామారావు యాదవ్, క్రాంతి యాదవ్, మహమ్మద్ రషీద్, జంగాల వెంకటేష్ యాదవ్, జంగాల శివ శంకర్ యాదవ్, శ్రీలత, విజయలక్ష్మి, వసంత, మాధవి, జానకి, మౌనిక, ధనరాజ్, మోహిత్, సంతోష్ యాదవ్, కవిత, శోభ, రాధికా, దీప్తి, ఆకాష్, వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రాణిగంజ్ డిపో పరిధిలో సంబంధించిన సమస్యలకు నేడే డయల్ యువర్ డిఎం కు ఫిర్యాదు చెయ్యండి

సికింద్రాబాద్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

**నేడు డయల్ యువర్ డి.ఎం**

టి.జి.ఎస్.ఆర్.టి.సి రాణిగంజ్ డిపో పరిధిలో సంబంధించిన చిన్న సమస్యలు ఫిర్యాదులు బస్సు రూట్ లపై అవగాహన వాటి పరిష్కారం ప్రయాణికుల నుంచి సలహాలు సూచనలు కోరుతూ రాణిగంజ్ డిపో పరిధిలో నడిచే సర్వీసుల ప్రాంతాల ప్రజల కోసం రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ.శ్రీధర్ వారు శనివారం మధ్యాహ్నం 03:00 మూడు గంటల నుండి 04:00 నాలుగు గంటల వరకు డయల్ యువర్ డి.ఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కనుక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా మనవి డయల్ యువర్ డి.ఎం కోసం 9959226147 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగలరని రాణిగంజ్ డిపో మేనేజర్ వారు సూచించడం జరిగింది



# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలి...

**-విసిబుల్ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ..**
**-విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు..**
**-లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి..**
**-నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస్ రావు ఐపీఎస్...**





మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్త ఫిబ్రవరి 27( జన సముద్రం న్యూస్):- శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, ఎన్‌బీడబ్ల్యూస్, మిస్సింగ్ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. అత్యాచార, పోక్సో కేసుల్లో నిర్ణీత గడువుల్లో దర్యాప్తు పూర్తి చేసి దోషులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు.

జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ రెండు గంటల పాటు వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికతో విని స్పందించాలని సూచించారు. క్యూఆర్టీలు జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాయని, ఇందుకు ఐజీ ప్రశంసలు వ్యక్తం చేశారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ప్రశంస పత్రాలతో ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్ , డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు జర్జ్, రేణుక రెడ్డి, మహేష్, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి తదితరులు, జిల్లా ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వల్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల లో శాస్త్రీయ దృక్పధం పెరగాలి

**●సర్పంచ్ పొనుగోటి శ్వేత శ్రీనివాస్**





ఎల్కతుర్తి ఫిబ్రవరి -27 (జనసముద్రం) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్భాపూర్ లో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ సంబరాలకు ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ పొనుగోటి శ్వేత శ్రీనివాస్ , ఉప సర్పంచ్ అంబాల అనిల్ హాజరు అయ్యి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ రంగోలి, విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు, మూఢ నమ్మకాల నివారణకు ప్రదర్శించిన సైన్స్ నాటకం. మరియు సైన్స్ పుస్తక ప్రదర్శ లను తిలకించి విద్యార్థులను అభినందించింది బహుమతులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొనుగోటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రపంచ సైన్స్ రంగం లో భారతీయుల కృషి చాలా గొప్పది అని ప్రాచీన కాలం లో ఆర్యబట్ట, భాస్కర,వారాహ మిహిర, చరక, సుశ్రుత, ఆచార్య నాగార్జున, కానాధుడు లాంటి వారు భారతీయ శాస్త్ర ప్రపంచానికి పునాదులు వేయగా ఆధునిక కాలం లో సివి రామన్, జగదీశ్ చంద్ర బోస్, హర గోవింద ఖోరానా, సుబ్రహ్మణ్యం చంద్ర శేఖర్, మోక్ష గుండం విశ్వేశ్వరయ్య, అబ్దుల్ కలాం ఎమ్మెస్ స్వామినాథన్, ఎల్లప్రగాఢ సుబ్బారావు,విక్రమ్ సారాభయ్ లాంటి వారు భారతీయ సైన్స్ రంగాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. విద్యార్థులు ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి చూస్తే తార్కిక ఆలోచన పెరిగి శాస్త్రీయ దృక్పధం పెరుగుతుంది అని చెప్పారు. మూఢ వైఖరి ని విడచి ప్రయోగాత్మక విజ్ఞానము సాధిస్తే మనిషిలో శాస్త్రీయ వైఖరి పెంపొం దిస్తుందని చెప్పారు.శాస్త్రీయ ఆలోచన మానవ పురోగతికి ఆధారం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటస్వామి, వెంకట సుహాసిని, పద్మలత, రమాదేవి, కల్యాణి, శోభారాణి అఖిల, పాఠశాల చైర్మన్ నీరజ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ,ఎస్టీల కేసులలో అలసత్వం చేస్తే సహించం...

**●రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...**





మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 27 (జనసముద్రం న్యూస్):- ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని ,ఎస్సీ, ఎస్టీల కేసులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. శనివారం నాడు మెదక్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ..

ఎస్సీ ,ఎస్టీలపై దాడులు జరిగితే అరికట్టలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పై అలసత్వం వద్దని సూచించారు. నర్సాపూర్ పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసు విచారణలో ఐవోలు మార్చాలని చైర్మన్ ఎస్పీని ఆదేశించారు.జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి మార్చి 26 వరకు స్థలానికి కేటాయించి భవన నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు. హవేలి ఘనపూర్ తదితర గ్రామాలలో నెలకొన్న భూమి సమస్యలను 45 రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు. నరసాపూర్ మండలం మమతాబాద్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వసతులపై నాణ్యమైన భోజనం పై ఎస్సీ ,ఎస్టీ కమిషన్కు నివేదిక సమర్పించాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారము అందించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు.


ఎస్సీ ఎస్టీ బాధితులకు ప్రారంభం కింద డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని చైర్మన్ ఆదేశించారు. హత్య అత్యాచారం సాంఘిక విష్కరణ తదితర కేసులలో బాధితులకు పక్క ఇండ్లను అందించాలని కోరారు. చరిత్రలోనే రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సైబరాబాద్ మల్కాజ్గిరి హైదరాబాద్ జిల్లాలలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్ రూమ్లను పంపిణీ చేశామని తెలిపారు.

వివిధ శాఖ లు అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. మెదక్ పట్టణంలోని సి కార్పొరేషన్ నూతన దుకాణాల సముదాయాలను తక్షణమే నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ, ట్రైన్ అధికారి సింధు,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ తదిత దళిత సంఘాల నాయకులు డివిఎంసి సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం,100 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు,

**●రోడ్డు భద్రత నియమాలు పాటించాలి, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 27: డ్రైవర్లకు కంటి చూపు బాగుంటేనే, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవింగ్ చేస్తారని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు అన్నారు, శుక్రవారం రోజున భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద, జైపూర్ పోలీస్ డివిజన్, భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రైవర్లకు శుక్రవారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు, ఉచిత కంటి వైద్య శిబిరానికి, జైపూర్ ఎసిపి ఏ .వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు , జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్, మాట్లాడుతూ, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్) ఆదేశాల మేరకు, అరైవ్, అలైవ్, కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, తెలిపారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, అతివేగం అనర్థాలకు దారితీస్తుందని, ప్రయాణ సమయంలో రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని, డ్రైవర్ పై కుటుంబ సభ్యులు, ప్రయాణికుల భద్రత ఆధారపడి ఉంటుందని, బాధ్యత యుతంగా వాహనాలు నడపాలని , రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక డ్రైవర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మహనీయుల చరిత్రపై వ్యాసరచన పోటీలు



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 27 (జనసముద్రం) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం,వీరనారాయణపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వీరనారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళల కోసం ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది.

మహిళా మహనీయుల చరిత్ర, వారి సేవలు, సమాజ నిర్మాణంలో వారి పాత్ర వంటి అంశాలపై ఈ వ్యాసరచన పోటీలు జరగనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో చైతన్యం పెంపొందించడం, వారి ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేయడం, అలాగే మహనీయ మహిళల జీవితాల ద్వారా స్ఫూర్తి పొందేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ పోటీలను సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు మరియు వాలుగొండ శశిత (వి.ఓ.ఏ) ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మహిళా శక్తిని గౌరవిస్తూ, సమానత్వం వైపు సమాజాన్ని నడిపించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మహనీయుల పైవ్యాసరచన పోటీలు

**●గ్రామీణ ప్రాంత మహిళల్లో చైతన్యం పెంచాలి సర్పంచ్ శ్వేత శ్రీనివాస్**



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 27 (జనసముద్రం) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం,వల్బాపూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వల్బాపూర్ లో మహిళల కోసం ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం వల్బాపూర్ గ్రామ పాఠశాలలో నిర్వహించబడింది మహిళా మహనీయుల చరిత్ర, వారి సేవలు, సమాజ నిర్మాణంలో వారి పాత్ర వంటి అంశాలపై ఈ వ్యాసరచన పోటీలు జరగనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో చైతన్యం పెంపొందించడం, వారి ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేయడం, అలాగే మహనీయ మహిళల జీవితాల ద్వారా స్ఫూర్తి పొందేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ పోటీలను సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్ (వి.ఓ.ఏ) భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మహిళా శక్తిని గౌరవిస్తూ, సమానత్వం వైపు సమాజాన్ని నడిపించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్,ఉప సర్పంచ్ అంబల అనిల్ కుమార్, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 27, 2026: మంచిర్యాల జిల్లాలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జాదవ్ ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ.లు, డి. ఈ. ఈ., ఎ. ఈ. ఈ. లతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో మంచిర్యాల, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. డి ఎం ఎఫ్ టి క్రింద చేపట్టిన మూత్రశాలలు, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తి అయిన వాటికి సంబంధించిన బిల్లులను సమర్పించాలని, ప్రధానమంత్రి జన్ మన్ క్రింద చేపట్టిన 5 అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్యా రమేష్



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27: డిండి :- నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని విఏఎస్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన బొగ్గులదోన మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ నాయకుడు తండు వెంకటయ్య గౌడ్ కుమారుడు హరితేజ గౌడ్ - చైతన్య వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వర్త్య రమేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు రాఘవచారి,పీర్ మొహమ్మద్, తండు చంద్రయ్య,కాసుల ఐలేష్ చారి,జైపాల్ నాయక్,కాంపల్లి హుస్సేన్, మహేశ్వరం గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఇటుక బట్టీలకు పట్టపగలే యదేచ్ఛగా పచ్చి కలప తోలకాలు....

- దగ్గరుండి మరి కలప ట్రాక్టర్ ను బట్టీలకు తరలిస్తున్న ఫారెస్ట్ అధికారులు...
- కలప, ఇటుక ట్రాక్టర్లకు, మాత్రమే అనుమతి అంటున్న మెగా కంపెనీ సెక్యూరిటీ సిబ్బంది.
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులు ..
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్...

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలంలోని అనుమతులు లేని పలు ఇటుక బట్టీలకు, పట్టపగలే పచ్చి కర్రను ట్రాక్టర్ లో, పరిమితికి మించి, లోడ్ చేసి తరలిస్తున్నారు. విచిత్రం ఏమిటంటే ఆ ట్రాక్టర్ ఓవర్ లోడ్ తో వెళుంటే ఎస్ గాడు మాదిరి ఫారెస్ట్ అధికారులు దాన్ని తరలిస్తూ సీతారాంపురంలో గల సీతారామ ప్రాజెక్ట్, కెనాల్ మెగా సెక్యూరిటీ, గేట్ నుంచి పచ్చి కర్ర ట్రాక్టర్ ను ఫారెస్ట్ అధికారులు సాగనంపడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

పచ్చి కర్రతో లోడ్ చేసిన ట్రాక్టర్ ను మెగా కంపెనీ గేట్ నుంచి ఎలా పంపిస్తున్నారని వీటికి ఏమైనా అనుమతులు ఉన్నాయా అని మెగా కంపెనీ సెక్యూరిటీ గార్డును వివరణ కోరగా, ఆ సెక్యూరిటీ గార్డ్ చెప్పే సమాధానం వింటే ఎవరికైనా ఆశ్చర్యానికి గురి కావాల్సిందే ,నేను మెగా కంపెనీ సెక్యూరిటీ గార్డ్ గా ఉన్నాను. ఈ గేట్లో నుంచి ఎవరిని అనుమతి లేకుండా పంపించకుండా చూడమని నన్ను కాపలాగా ఉంచారు. అయితే ఇటుక ట్రాక్టర్లను, పచ్చి కర్రతో వెళ్తున్న ట్రాక్టర్లను అడ్డుకోవద్దని కొందరు గుత్తేదారులు నాకు సూచించారు. అందువల్లనే వాటిని అడ్డుకోవడం లేదు అని సెక్యూరిటీ గార్డ్ సమాధానం చెప్పాడు. రాత్రి వేళల్లో పచ్చికర్రతో ఇటుక బట్టీలకు వెళుతున్న ట్రాక్టర్లు మెగా కంపెనీకి సంబంధించిన వస్తువులను దొంగిలిస్తే ఎవరు బాధ్యులని ప్రశ్నించగా, సమాధానం చెప్పడం లేదు. అడవులను రక్షించాల్సిన ఫారెస్ట్ వారే పచ్చికరతో అధిక లోడుతో, అనుమతులు లేని ఇటుక బట్టీలకు వెళ్తున్న ట్రాక్టర్లకు దారి చూపడం వారి విధుల్లో భాగమేమో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఒక సామాన్య వ్యక్తి సైకిల్ పై వంట చెరుకు తీసుకువెళ్లిన , ఫారెస్ట్ అధికారులు సవాలక్ష ప్రశ్నలు వేసి ఆ సామాన్యుడిని వేధిస్తారు. సామాన్యులపై చట్టాలు రుద్దుతారు. పలుకుబడి కలిగిన వారి వాహనాలను సాగనంపుతారు అని, ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.





ఒక ఫారెస్ట్ ఉన్నత అధికారిని వివరణ కోరగా...

ఆ కర్ర ఆంధ్ర రాష్ట్రం నుంచి పర్మిట్ ద్వారా తరలిస్తున్నారని వాటికి తెలంగాణలో ఎటువంటి ఫర్మెట్ అవసరం లేదని చెబుతున్నారు. ఒకవేళ ఫారెస్ట్ అధికారి చెప్పినట్లే పర్మిట్ కర్ర అయితే దానికి సెక్యూరిటీ సిబ్బంది లాగా ఫారెస్ట్ అధికారులు ఎందుకు సాగనంపుతున్నట్లు అని ఓవర్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ కు వెనుక ముందు ఉన్న ఫారెస్ట్ అధికారులను చూసిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేని ఇటుక బట్టీలకు పరోక్షంగా ఫారెస్ట్ అధికారులు ఊతమిస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. మరోపక్క మానవ అవసరాలు రోజురోజుకు పెరుగుతుండడంతో అడవులు వేగంగా అంతరించిపోతున్న క్రమంలో వాటిని కాపాడాల్సిన బాధ్యత ఉన్న ఫారెస్ట్ అధికారులు ఇటుక బట్టీలకు దగ్గరుండి ట్రాక్టర్లో పచ్చికర్ర సాగనంపడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి ఎటువంటి టాక్స్ కట్టకుండా, అడ్డదారిలో ఇటుకల వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నారు అక్రమ గుత్తేదారులు. ఎంతో సారవంతమైన తుమ్మలచెరువు మట్టిని ఇటుకల తయారీకి తరలిస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలకు పూనుకోవడం లేదని, జాతరను తలపించే విధంగా విద్యుత్తు లైట్లు, ఇరిగేషన్ శాఖ అనుమతి లేకపోయినా నీటి బోర్లు నిరంతరాయంగా నడిచేందుకు, ఇటుక బట్టీలకు అక్రమ విద్యుత్తు కనెక్షన్లు ఎలా ఇచ్చారని విద్యుత్ శాఖను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటుక బట్టీల నుండి వెలువడే దుమ్ము, ధూళి ,పొగ, వేడి భరించలేక చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు చర్మ వ్యాధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని,చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ పంట పొలాలు దుమ్ము ధళితో దెబ్బతింటున్నాయని , ఇటుక బట్టీల్లో భూమి గుండా వచ్చే వేడిమి కారణంగా పొలాల్లో బోర్లు వేసిన నీరు పడడం లేదని సారవంతమైన పంట పొలాల భూములు బీటలు భారీ ఎండి పోతున్నాయని, వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి,ఇటుక బట్టీలను వెంటనే ఆపివేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కోరుతున్నారు.

పర్యావరణాన్ని కాలుష్యంతో నింపుతూ , పంట పొలాలకు మేలు చేసే రైతు నేస్తాలు, భూమి మీద ప్రాకే గాలిలో ఎగిరే పక్షులు, జీవ జల రాశులు, ఇటుక బట్టీల వేడికి బ్రతకలేక అంతరించిపోతున్నాయి.

అనుమతులు లేని ఇటుక బట్టిలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోకపోగా కనీసం ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్న కనీసం ఇటువైపు చూడడం లేదని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. కనీసం జీవించేందుకు రోజువారి వేతనం కూడా ఇవ్వకుండా వసతులు కల్పించకుండా, వలస ఆదివాసులతో బాల కార్మికులతో వెట్టిచాకిరి , చేపిస్తున్న సంబంధిత కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అశ్వాపురం మండలంలోని అనుమతులు లేని ఇటుక బట్టీల్లో ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులు అయిన, అడవి కలప, చెరువు మట్టి, విద్యుత్తు, నీరు, వెట్టి చాకిరి చేసేందుకు ఏమీ తెలియని అమాయక బాల కార్మిక ఆదివాసీలను వాడుకుంటూ, ప్రభుత్వానికి ఎటువంటి టాక్స్ కట్టకుండా, అత్యధిక రేట్లకు ఇటుకలను అమ్ముకుంటూ, పేదల కష్టాన్ని సొమ్ము చేసుకుంటూ, కోట్ల రూపాయలు పోగేసుకుంటున్న అక్రమ ఇటుక బట్టిలపై వాటికి పరోక్షంగా సహకరిస్తున్న అధికారులపై, చర్యలు తీసుకొని, సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేందుకు జిల్లా కలెక్టర్ నడుం బిగించి, అక్రమంగా అనుమతులు లేకుండా నడుస్తున్న అశ్వాపురం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఇటుక బట్టీలను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకొని, భూమిలేని గిరిజన, దళిత, ఆదివాసులకు వ్యవసాయ నిమిత్తం అందించేలా చర్యలు తీసుకోవాలని, పర్యావరణ ప్రేమికులు, మేధావులు, స్థానిక ప్రజలు, ఆదివాసిలు, గిరిజన, దళిత సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, కోరుతున్నారు.

# కర్రే స్వామి భౌతికదేహానికి ఘన నివాళులు





## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రావు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 27 (జనసముద్రం)**

కర్రె స్వామి భౌతిక కాయాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ రావు సందర్శించి నివాళులు అర్పించారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన కర్రే స్వామి (55) అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా కర్రే స్వామి భౌతిక దేహంపై సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు పూలమాలవేసి నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో ఎర్ర స్వామి అనారోగ్యంతో అమరత్వం పొందడం బాధాకరమని కర్రె స్వామి కష్టనష్టాల్ని ఎదుర్కొని మంచితనంతో కలుపుకోలుతనంతో ఎంతో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని అన్నారు. కర్రె స్వామి మరణం ఆ కుటుంబానికి సమాజానికి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, ఎన్ ఎ. స్టాలిన్, గ్రామ ఉపసర్పంచ్ మారుపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దు -- హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి: ఎస్సై ముత్యాల రామ్మూర్తి





**చింతపల్లి, ఫిబ్రవరి 27 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఎస్సై ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించడం అత్యంత ప్రమాదకరమని, ఇటువంటి నిర్లక్ష్యపు చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. అలాగే అతివేగంగా వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు దాటే సమయంలో వృద్ధులు, పిల్లలు, మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని, వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకుని రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు సమక్షంలో బిజెపిలో మల్లేష్ చేరిక

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో అఖిలభారత ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అత్తికారి మల్లేశ్ ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలో పార్టీలో చేరిన శుభ సందర్భంగా, శుక్రవారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మల్లేశ్ ని పార్టీలోకి హృదయపూర్వకంగా స్వాగతించి, సమాజ సేవకు మరియు రాష్ట్రాభివృద్ధికి బీజేపీ వేదికగా మరింత విస్తృతంగా సేవ చేసే




అవకాశాన్ని అందిపుచ్చుకున్నందుకు అభినందించారు. మంచి నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు.

అనంతరం మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించడమే పార్టీ లక్ష్యమని, మల్లేశ్ చేరికతో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, బాలనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రమేష్, బిజెపి సీనియర్ నాయకులు శివరంజని, రూప, అర్జున్, సురేందర్, బోయిరాజులు, కుమార్, బాలస్వామి, రాము, అనిల్, వినోద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల పట్ల చిన్నచూపు, ప్రభుత్వ నిబంధనలను పాటించని అధికారులు,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 27:**

గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు, గ్రామాలను శుభ్రపరుస్తూ, డ్రైనేజీలను శుభ్రం చేస్తూ, గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యానికి నిరంతరం కృషి చేస్తున్నారు, ప్రజల ఆరోగ్యానికి కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు అనారోగ్యానికి గురి అయ్యే పరిస్థితి పరిస్థితిలు ఏర్పడుతున్నాయని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, చేతులకు గ్లౌజులు, కాళ్లకు షూ, ఇంకా అనేక రకమైన సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణి, గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే విధంగా తయారయిందని, వెంటనే మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులందరికీ సౌకర్యాలు కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27: డిండి :-**





నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని వివిఎస్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన బొగ్గులదోన గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకుడు తండు వెంకటయ్య గౌడ్ కుమారుడు హరితేజ గౌడ్–చైతన్య ల వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యానాయక్,బిఆర్ఎస్ డిండి మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,డిండి పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను, జూలూరి వెంకటేష్,రమావత్ లక్ష్మిపతి నాయక్,కృష్ణా రెడ్డి,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,రమావత్ వెంకట్రాం,నల్ల పెద్దయ్య,డిండి పట్టణ పార్టీ యువజన అధ్యక్షులు ఎండి రషీద్,గంజి సురేష్,గుర్రం సురేష్, మల్లెపాకుల జయవర్ధన్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమంలో మెదక్ జిల్లాను ముందంజలో ఉంచాలి...

## వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..



**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 27 ( జనసముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లాను అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ముందంజలో ఉండాలని మంత్రి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో తెలిపారు. హైదరాబాద్లోని మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను తప్పకుండా నెరవేర్చుతానని తెలిపారు. పేద ప్రజలకు సేవ చేస్తానన్నారు.

# తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్: తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.



## తెలుగు సినిమాపై తాప్సీ ప్రశంసలు.. ఆ విమర్శలతో యూటర్న్!

నటి తాప్సీ సౌత్‌ఇండస్ట్రీపై ముఖ్యంగా టాలీవుడ్‌పై ఇటీవల చేసిన వ్యాఖ్యలు వైరలైన విషయం తెలిసిందే. ఇక్కడి నుంచి బాలీవుడ్‌కు వెళ్లిన తాప్సీ తన మొదటి సినిమా గురించి పంచుకుంటూ కొన్ని ఆరోపణలు చేశారు. గ్లామర్ సన్నివేశాలు, పాటలకు సంబంధించి.. మరింత ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో ప్యాడెడ్ బ్రా ధరించాలని సౌత్ ఫిల్మ్‌మేకర్స్ తనపై ఒత్తిడి తెచ్చేవారని ఆరోపించారు. వీటిపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో తాప్సీ తాజాగా టాలీవుడ్‌పై ప్రశంసలు కురిపించారు. తెలుగు సినిమాలో నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉండే పాత్రలు ఉంటాయని అన్నారు. తెలుగుతో పోలిస్తే తమిళంలో అలాంటివి తక్కువ అని అన్నారు. టాలీవుడ్ అందించినన్ని మంచి పాత్రలు తమిళ సినిమా తనకు అందించలేదన్నారు. తెలుగు ప్రేక్షకులకు తానంటే బాగా అభిమానమన్నారు. టాలీవుడ్‌లో వచ్చిన అవకాశాలు తన విలువని పెంచాయని అన్నారు. అవి తన కెరీర్‌కు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం బాలీవుడ్‌కి పరిమితమైన తాప్సీ.. సౌత్‌లో నటించడం వల్ల తనకు తగిన గుర్తింపురాలేదని పలుమార్లు కామెంట్స్ చేశారు. తెలుగు మూవీ 'ఝుమ్మంది నాదం'తో ఆమె హీరోయిన్‌గా పరిచయమయ్యారు. టాలీవుడ్‌లో ఆమె చివరి సినిమా 2022లో వచ్చిన 'మిషన్ ఇంపాజిబుల్'.

## కోలీవుడ్ సినిమాలో వైష్ణవి చైతన్య



టాలీవుడ్ నటి వైష్ణవి చైతన్య త్వరలో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. యూట్యూబ్ దగ్గర మొదలైన ఆమె ప్రయాణం ఇప్పుడు సినిమా వరకు చేరింది. అల వైకుంఠపురములో, రంగ్‌దే, టక్ జగదీష్ వంటి సినిమాల్లో చిన్న పాత్రలు చేశారు. ఆనంద్ దేవరకొండ 'బేబీ' సినిమాతో కథానాయికగా మారారు. ఆ సినిమా బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకోవటంతో మంచి గుర్తింపుతోపాటుగా అవార్డులనూ అందుకున్నారు. ప్రస్తుతం ఎపిక్ : ద సెమిస్టర్ మూవీ చేస్తున్నారు. తాజాగా కోలీవుడ్‌లో ఓ సినిమాలో నటించేందుకు ఆమెకు ఛాన్స్ వచ్చినట్లుగా సమాచారం. జీవీ ప్రకాష్ కథానాయకుడిగా విఘ్నేష్ కార్తీక్ ఓ సినిమాకు ప్లాన్ చేశారు. వైష్ణవి చైతన్య కథానాయికగా ఎంపికచేశారని చర్చ జరుగుతోంది. అజిత్ హీరోగా నటించిన వాలిమై అనే తమిళ మూవీలో వైష్ణవి చైతన్య చిన్న పాత్ర పోషించారు.

## కళ్యాణ్‌రామ్‌తో అనిల్ రావిపూడి




వచ్చే ఏడాది సంక్రాంతికి మళ్లీ కొత్త సినిమాతో బరిలోకి దిగబోతున్నట్లుగా దర్శకుడు అనిల్ రావిపూడి ప్రకటించారు. మల్టీస్టారర్లతో హిట్లు కొడుతున్న ఈ దర్శకుడు తాజాగా మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈ సంక్రాంతికి చిరంజీవి, వెంకటేష్‌తో తీసిన 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీసు వద్ద విజయాన్ని అందుకుంది. వచ్చే ఏడాది కళ్యాణ్‌రామ్, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా తీయనున్నట్లుగా అనిల్ రావిపూడి ప్రకటించారు. త్వరలోనే మిగతా వివరాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు. కళ్యాణ్‌రామ్‌తో కలిసి అనిల్ రావిపూడి తీసిన సినిమా 'పటాస్' ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.

## మిగిలింది 6 నెలల షూటింగ్



మహేశ్-రాజమౌళి కాంబోలో తీస్తున్న సినిమా 'వారణాసి' చిత్ర విశేషాలని కథానాయిక ప్రియాంకచోప్రా తాజాగా ఓ ఇంటర్వ్యూలో ముచ్చటించారు. 'వారణాసి' చూస్తున్నంతసేపు మనం కాలంతో పాటు ప్రపంచమంతా ప్రయాణిస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ మూవీ అత్యుత్తమ టైమ్ ట్రావెల్ యాక్షన్ అడ్వెంచర్‌గా నిలుస్తుంది. ఇప్పటికే 14 నెలల పాటు షూటింగ్ జరిగింది. మరో 6 నెలలు షూటింగ్ చేస్తే సినిమా పూర్తవుతుంది అని ప్రియాంక చెప్పారు. ఈ ఇందులో రుద్ర అనే పాత్రలో మహేశ్ బాబు, మందాకిని అనే పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ అనే ప్రతినాయక పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు.

## 'పెద్ది'... రై రై రారా



కథానాయకుడు రామ్‌చరణ్.. దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఏప్రిల్ 30న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. "రై రై రారా" అంటూ సాగే ఆ పాటను మార్చి 2న విడుదల చేయనున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. అందులో చరణ్ మాస్ లుక్‌లో ఆసక్తికరంగా కనిపించారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఇది. క్రీడా నేపథ్య అంశాలతో మిళితమై ఉంటుంది. ఇందులో చరణ్ ఆట కూలీగా అలరించనున్నారు. ఇందులో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, ఛాయాగ్రహణం: రత్నవేలు.



## ఈ చిత్ర వసూళ్లు ధైర్యాన్నిచ్చాయి

"అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా తర్వాత నా చిత్రాలకి ఆశించిన స్థాయిలో వసూళ్లు కనిపించకపోవడంతో భయమేసింది. కానీ, 'హే బల్‌వంత్' వసూళ్లు చూశాక మళ్లీ ధైర్యం వచ్చింది" అన్నారు హీరో సుహాస్. ఆయన.. శివానీ నాగారం జంటగా నటించిన ఈ సినిమాని గోపీ అచ్చర తెరకెక్కించారు. బి.నరేంద్ర రెడ్డి నిర్మించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో థాంక్స్ మీట్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాస్ మాట్లాడుతూ.. "మా చిత్రానికి ఓవర్సీస్ నుంచి మంచి వసూళ్లు దక్కాయి. చాలా రోజుల తర్వాత నా సినిమాకి ఓటీటీ నుంచి మంచి ఫ్యాన్సీ రేటు వచ్చింది" అన్నారు. "చాలా తక్కువ మంది మాత్రమే మా సినిమా బ్రేక్ ఈవెన్ అయిందని ధైర్యంగా చెప్తారు. ఆ కోవలో మా 'హే బల్‌వంత్' నిలిచినందుకు ఆనందంగా ఉంది. త్వరలోనే దర్శకుడు గోపీతో మరో సినిమా చేస్తున్నాం" అన్నారు నిర్మాత వంశీ నందిపాటి. ఈ కార్యక్రమంలో బి.నరేంద్ర రెడ్డి, శివానీ, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ లేకపోతే రోజూ ఒక్క కథైనా వింటా!



మనలో ఒకడిలా కనిపిస్తాడు శ్రీవిష్ణు. మన చుట్టూ జరిగేవే ఆయన సినిమాల్లో కథలు. వరుస విజయాల వెనక రహస్యం అదేనేమో! ఇంటిల్లిపాదీ హాయిగా నవ్వుకునే సినిమాలకు చిరునామాగా నిలుస్తున్న శ్రీవిష్ణు ఈరోజు 'విష్ణు విన్యాసం'తో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకర్లతో ముచ్చటించారు.

**సినిమాలో హీరో విష్ణు జాతకాలు, గ్రహాలు అంటున్నాడు. వ్యక్తిగతంగా మీకూ అలాంటి నమ్మకాలు ఉన్నాయా?**

అదే పనిగా అనుసరించను కానీ, ముహూర్తం ప్రకారం సినిమాల్ని ప్రారంభించడం, చిన్నప్పట్నుంచీ ఇంట్లో పెద్దవాళ్లు చెబుతున్నవి అందరితోపాటే నమ్మడం వరకూ ఉంటుందంతే. వ్యక్తిగతంగా మాత్రం ఫలానా సమయమే బయటకు వెళ్లాలి, ఫలానా సంఖ్యే కావాలనైతే ఉండదు.

**ఈ సినిమాలో విష్ణు... శ్రీవిష్ణుకీ మధ్య కనిపించిన సారూప్యతలు ఏమిటి?**

తెరపైన కనిపించే విష్ణులా ఎవ్వరూ ఉండరేమో (నవ్వుతూ). అతనికి జాతకాలపై పిచ్చి మరో స్థాయిలో ఉంటుంది. సమయం, అంకెలకు సంబంధించిన లెక్కలు, రంగులు, గ్రహాలు... ఇలా అన్నీ ముఖ్యమే తనకి. పేరుకు అధ్యాపకుడు కానీ, క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు హాజరు వేసేటప్పుడు కూడా తనకి నచ్చిన అంకెల్నే పలుకుతాడు. మా రోల్ నెంబర్ పిలవలేదేమిటి అంటే నీది రైజింగ్ నంబరు కాదు, లక్కీ నంబరు కాదు అంటుంటాడు. కథ, పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. రెండు గంటలపాటు ప్రేక్షకులు హాయిగా చూసి నవ్వుకునేలా సినిమా ఉంటుంది.

**ట్రైలర్ చూస్తుంటే హీరోయిన్ ఆధిపత్యమే ఎక్కువగా కనిపిస్తోంది..?**

ప్రేక్షకులకు బాగా నచ్చే అంశం అదే. హీరోని ఇరకాటంలో పెడుతున్నకొద్దీ థియేటర్లలో నవ్వులే. హీరో, హీరోయిన్... ఆ రెండు పాత్రలూ చాలా కొత్తగా ఉంటాయి. సినిమా ఆరంభమే నవ్వులతో మొదలవుతుంది. ఆ తర్వాత ఫ్యామిలీ డ్రామాలోకి వెళుతుంది. వీరి వీరి గుమ్మడిపండు... అంటూ వచ్చే ఓ ఎపిసోడ్ ప్రథమార్ధానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. మొదట అనుభవం ఉన్న నటినే కథానాయికగా ఎంచుకోవాలనుకున్నాం. కానీ 'ఆయ్' చూశాక నయన్ సారిక కామెడీ టైమింగ్ చాలా నచ్చేసింది. అప్పటికే ఆమె తెలుగు కూడా నేర్చుకుని చాలా బాగా నటించింది.

**కొత్త దర్శకులతో ఎక్కువగా సినిమాలు చేస్తుంటారు. ఆ విషయంలో మీకున్న సౌలభ్యం ఏమిటి?**

కొత్తవాళ్ల నుంచే కొత్తదనం వస్తుందనే విషయాన్ని నేను బలంగా నమ్ముతా. నా సినిమాలతో ఎంతమంది కొత్త దర్శకులు పరిచయవుతున్నా, నేను ఇంకా చాలా మందిని మిస్ అవుతుంటా. చిత్రీకరణ లేకపోతే రోజుకి ఓ కొత్త కథైనా వింటుంటా. తదుపరి నేను చేయబోయే చాలా సినిమాలు కొత్త దర్శకులతోనే.

**కొత్త సినిమాల సంగతులు చెబుతారా?**

'కామ్రేడ్ కళ్యాణ్' అనే సినిమా చేస్తున్నా. నక్సలిజం నేపథ్యంలో సాగే హాస్య ప్రధానమైన కథ అది. చాలా కొత్తగా ఉంటుంది. రామ్ అబ్బ రాజుతో ఓ సినిమాని త్వరలోనే ప్రారంభిస్తున్నా. అది 'సామజవరగమన' సినిమాకి కొనసాగింపు అయితే కాదు. కొత్త కథని సిద్ధం చేశారు సాయి. అది పూర్తయిన తర్వాత 'సామజవరగమన 2' చేస్తాం. సితార సంస్థలో సన్నీ అనే ఓ కొత్త దర్శకుడితో సినిమా చేయబోతున్నా. అది కూడా చాలా ఆసక్తికరమైన కథ. 'సింగిల్'కి కొనసాగింపు కథ కూడా సిద్ధం అవుతోంది.

**మీరు సంపాదించిన 'కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' అనే పేరు మీకు బలమా లేక, మీపై ఒత్తిడిని పెంచుతోందా?**

ఎంటర్‌టైన్‌మెంట్ అనగానే కామెడీ మాత్రమే అనుకుంటారంతా. దాంతో నా ప్రతి సినిమాలోనూ కామెడీనే ఆశిస్తారు. డ్రామాతో కూడిన ఇతరత్రా కొత్త కథలు చేసినా, అందులో ప్రేక్షకులు నా నుంచి కోరుకునే ఫన్ మాత్రం తప్పక ఉండేలా జాగ్రత్తలు తీసుకోవల్సి వస్తోంది. కామెడీ టైమింగ్‌లోనూ మార్పు కనిపించేలా జాగ్రత్తలు తీసుకొంటున్నా. 'సామజవరగమన'లో ఒక తరహా టైమింగ్ ఉంటే, 'సింగిల్' మరోలా ఉంటుంది. 'విష్ణు విన్యాసం'లో ఆ రెండు సినిమాలకి భిన్నమైన టైమింగ్‌ని ప్రదర్శించా.

## యాక్షన్ మోడ్‌లో అగ్రతారలు

మహేశ్ నారాయణన్ దర్శకత్వంలో అగ్ర కథానాయకులు మోహన్‌లాల్, మమ్ముట్టి ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న మలయాళ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమాలో ఫహాద్ ఫాజిల్, నయనతార, కుంచకో బోబన్, గౌతమి తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఏప్రిల్ 23న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా సెకండ్ లుక్ పోస్టర్‌ని ఇన్‌స్టా వేదికగా ఆవిష్కరించింది చిత్రబృందం. ఈ పోస్టర్.. కుంచకో నడుపుతున్న కారులో అగ్ర హీరోలిద్దరూ తుపాకులు చేతపట్టి యాక్షన్ మోడ్‌లో ఆకట్టుకుంటున్నారు. దేశభక్తి నేపథ్యంతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌తో స్పష్టమైంది.




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం ,ఫిబ్రవరి,28,2026

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 27 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శుక్రవారం ఏలూరు వాస్తవ్యులు వి. వీర వెంకట హనుమంతరావు దంపతులు రూ. 1,00,116/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈవొ మెట్టపల్లి దుర్గారావు విరాళం బ్రాండును అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.



# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్(మెన్)టోర్నమెంట్ కి యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థి ఎంపిక.



**మైలవరం ఫిబ్రవరి 27: జన సముద్రం న్యూస్ ప్రతినిధి :(జి. అశోక్)**

స్థానిక లకి రెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కొరిని సందీప్, సి.ఎస్.ఈ విద్యార్థి, వచ్చేనెల 2 వ తేదీ నుండి - 6 వ తేదీ వరకు భారతిదాసన్ యూనివర్సిటీ లో జరుగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ (మెన్) టోర్నమెంట్ లో పాల్గొనటానికి జె.యన్.టి.యునివర్సిటీ ,కాకినాడ తరపున ఎంపిక ఐనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పా రావు తెలియచేసారు.

ఈ సందర్భంగా విద్యార్థిని ,ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాదిపతి డా.రాజ్ కుమార్ ని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు , వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# వైభవంగా శివయ్య కల్యాణం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 27 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శివదేవుని కల్యాణ మహోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది.

ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన ఈ వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ముందుగాఅర్చకులుఆలయముఖమండపం లో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివయ్య కల్యాణమూర్తులను ఉంచి అర్చకులు పుష్పలంకారాలు చేశారు. శుభ ముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపచేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మేళ తాళాలు,మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు.

# ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా పైపులైను నిర్మిస్తున్నారంటూ పోలుకొండ గ్రామంలో నిరుపేద ప్రజల ఆందోళన

- ప్రజలకు ఉపయోగపడే విధంగా పైపులైను నిర్మించాలంటూ నిరుపేదల విజ్ఞప్తి
- సమస్యను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే రాముకు నిరుపేద ప్రజల విజ్ఞప్తి



**జనసముద్రం న్యూస్**
**గుడివాడ నందివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.27.**

ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా కాకుండా పైపులై నిర్మాణం చేపడుతున్నారంటూ పోలుకొండ గ్రామంలోని చంద్రయ్య కాలువ కరకట్టపై నివాసముంటున్న నిరుపేద ప్రజలు శుక్రవారం ఆందోళనకు దిగారు. గ్రామంలోని చంద్రయ్య కాలువ కరకట్టపై దశాబ్దాల కాలంగా నిరుపేద బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన ఎస్టీ వర్గాలు నివాసం ఉంటున్నారు. నివాసాలకు సంబంధించి పంచాయతీకి అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నారు. కానీ వారికి నీటి సదుపాయం అవకాశము లేకుండా పోయింది. దాదాపు కిలోమీటర్ దూరంలో ఉన్న పంచాయతీ టాప్ నుండి 100 కుటుంబాల వారు నీటిని తెచ్చుకోవలసిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే తాగు నీటిని కొనుగోలు చేసి తాగుతున్న వారికి కనీస వాడుక నీటు కరువైంది. పాలకులు ప్రభుత్వాలు మారిన వారి సమస్యలను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. మంచినీటిని కొనుగోలు చేసి తాగుతున్న వారికి వాడుకు నీటి సైతం కిలోమీటర్ల మేర ప్రయాణం చేసి తెచ్చుకోవలసిన దుస్థితి నెలకొంది. తెచ్చుకోలేనివారు కలుషిత చంద్రయ్య కాలవ డ్రైనేజీ నీటిని వాడుకునే దుస్థితి నెలకొంది. పైపులైన్ నిర్మాణం చేపట్టాలంటే అధికారులను పాలకొలను వేడుకుంటూ వచ్చారు. ఇటీవల కాలంలో పైపులై నిర్మాణానికి మండల నిధులు రూ 3 లక్షలు పంచాయతీ నిధులు రెండు లక్షలు వెరసీ 5 లక్షల నిధులతో పైపులై నిర్మాణం చేపట్టారు. పంచాయతీ వారు ప్రజా ప్రయోజనాలను విస్మరించి గృహాలను ఆనుకుని కాకుండా జి పి కే రోడ్డు అవతల వైపు నిర్మాణం చేపట్టారు. 100 కుటుంబాలకు సంబంధించి నాలుగు పబ్లిక్ టాపులు నిర్మాణం చేపడతామని చంద్రయ్య కాలువ వాసులకు తెలపడంతో అవతల వైపు పైపులైను నిర్మాణం చేపడితే మాకు ఇబ్బంది కలుగుతుందని మా గృహాల వైపు ఆనుకుని నిర్మాణం చేపడితే వ్యక్తిగతంగా టాప్లు ఏర్పాటు చేసుకుంటామని అవతల వైపు నిర్మాణం చేపట్టడం వలన మాకు వచ్చే ప్రయోజనం ఏమీ లేదని పబ్లిక్ టాపుల వద్ద గొడవలు జరిగే అవకాశం ఉంటుందని యువతల వైపు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అవతల వైపు నిర్మాణం చేపడుతున్న పనులను నిలుపుదల చేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే రాము జోక్యం చేసుకొని న్యాయం చేయాలని వేడుకొన్నారు

ఈ కార్యక్రమంలో మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారుఆందోళన చేస్తున్న నిరుపేద కాలనీవాసులు

# అనాధ శవానికి అంత్యక్రియలు

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 27**

వెల్దుర్తి మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన ఎడవల్లి గురవయ్య తండ్రి బాలయ్య వయసు 76 సంవత్సరములు, కొంతకాలంగా చిత్తు కాగితాలు ఏరుకుంటూ వెల్దుర్తి బస్టాండ్ సమీపంలో చిన్న పూరి గుడిసెలో ఒక్కడే జీవనము సాగిస్తున్నాడు. అయితే 24 .02. 2026 న ఉదయం పూట అతని పూరీ గుడిసెలోనే ఉరి వేసుకున్న విషయాన్ని గమనించిన వెల్దుర్తి విఆర్ఓ దుర్గ భవాని ఆ విషయాన్ని వెల్దుర్తి తాసిల్దార్ కు మరియు పోలీస్ స్టేషన్కు తెలియజేశారు. అయితే ఈ విషయాన్ని పోలీసు వారు మూడు రోజుల నుంచి మీడియాకు తెలియజేసి వారి తాలూకు ఎవరైనా ఉన్నారా అనే విషయాన్ని ఎంక్వయిరీ చేశారు. కానీ మూడు రోజుల నుంచి ఎవరూ రాకపోవడంతో 26.02.2026 మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ లో పోస్ట్ మార్టం చేయించారు. కానీ ఆ అనాధ శవాన్ని మట్టి చేసేందుకు ఎవరో ముందుకు రాకపోవడంతో ఈ విషయాన్ని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి గారికి వెల్దుర్తి ఎస్ఐ గారు మరియు తాసిల్దార్ గారు తెలియజేసి అనాధ శవాన్ని మట్టి చేయవలసిందిగా రిక్వెస్ట్ చేశారు. వెంటనే మెట్టు



గోవింద రెడ్డి గారు స్పందించి వెల్దుర్తి ఎస్సై గారు నుంచి రిక్వెస్ట్ లెటర్ తీసుకొని తమ సభ్యుల సహకారంతో ఆ శవాన్ని మట్టి చేశారు. ఈ విషయాలన్నీ గమనించిన వెల్దుర్తి వారు మరియు మాచర్ల పట్టణవాసులు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కండ్లకుంట అంగనవాడి టీచర్ సిహెచ్. రుక్మిణి, తాడూరి శ్రీనివాస చారి, మహిమా సిల్క్ షోరూం వెంకటేశ్వర్లు , పి . హరిబాబు, ఏం. పాపిరెడ్డి మాస్టారు, పాల కేంద్రం ప్రసాదు, అందుగుల చంద్రయ్య మాస్టారు, ఎలక్ట్రికల్ సాల్మన్ ఖాన్, టీచర్ గంద్రకోట శివ సుందర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళలను అడ్డం పెట్టుకొని చట్టాల్ని ఉల్లంఘిస్తే ఊరుకొనేదిలేదు

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరితేది 27**

అల్లూరి జిల్లా పాడేరు ఆదివాసీ మహిళలను ఉంపుడు గత్తెలుగానో లేదా పెళ్లి చేసుకొనో వారిని అడ్డం పెట్టుకొని ఆదివాసీ చట్టాల్ని, హక్కుల్ని ఉల్లంఘిస్తే ఊరుకొనేదిలేదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్రఅధ్యక్షుడు మొట్టడం రాజబాబు హెచ్చరించారు. తంటేపురెడ్డి వీర్రాజు అనే గిరిజనేతరుడు మైదాన ప్రాంతం నుండి వలస వచ్చి కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయితీ దొడ్డవరం గ్రామంలో నివశిస్తూ,జి మాడగుల మండలం నిట్టపుట్ గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ సాగెని సంధ్యరాణిని చేసుకొని,గ్రామకంఠం భూమిలో ఆమె పేరుతో శాశ్వతంగా ఇల్లు కట్టాలని ప్రయత్నం చేస్తే గ్రామస్తులు అడ్డుకొనగా, గిరిజన మహిళనని, ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ ని కోరడంతో స్థానిక తహసీల్దార్ గ్రామకంఠంలో ఒక్క సెంట్ స్థలం కేటాయించి గ్రామసభ అనుమతితో రేకుల షెడ్డు నిర్మించుకోవాలని ఎండార్స్ మెంట్ ఇవ్వగా,గ్రామసభ అనుమతి లేకుండానే సెంట్ కు మించి స్థలంలో శాశ్వతంగా ఇల్లు నిర్మించడాన్ని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడంతో కొయ్యూరు తహసీల్దార్ పి. మురళీబాబు గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇరువర్గాలను శాంతింపచేసారు. సాగెని సంధ్యరాణి తల్లిదండ్రుల తరుపు కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు కమ్యూనిటీ హాలుకు వెళ్ళే దారికి అడ్డు లేకుండా ఒక సెంట్ స్థలంలో మాత్రమే రేకుల షెడ్డు కట్టుకోవడానికి గ్రామస్తులు అంగీకరించారు.

**ఈ కార్యక్రమంలో మొట్టడం రాజబాబు మాట్లాడుతూ**

ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాన్ని కాపాడుకోవడంలో ఎవరి గ్రామాన్ని వారు కాపాడుకోవడానికి ముందుకు రావాలని అలా ముందుకు వచ్చిన దొడ్డవరం గ్రామస్తులను అభినందిస్తూ, ఆదివాసీ అమ్మాయిలు ఆదివాసీ అబ్బాయిలను పెళ్లి చేసుకొంటే ఇలాంటి ఇబ్బందిలు రావని, ఆదివాసీ మహిళలను ఉంపుడు గత్తెలుగానో లేదా పెళ్లి చేసుకొనో వారిని అడ్డం పెట్టుకొని చట్టాల్ని ఉల్లంఘిస్తే ఊరుకొనేదిలేదని హెచ్చరిస్తూ,ఆదివాసీ అమ్మాయిలు ఆదివాసేతరులకు పెళ్లి చేసుకొంటే తనకున్న హక్కులు, చట్టాలను కోల్పోవలసి వస్తుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ,పెసా ఉపాధ్యక్షులువెంకటరావు,ఆదివాసీజెఏసి నాయకులు నర్సి పాపారావు, బూరుగుల వెంకట్రావు,బొబ్బిలి కామేశ్వరరావు,సాగెని కోటేశ్వరరావు, గ్రామపెద్ద మడపల నూకరాజు, ఆర్ఐ రాజన్నదొర,విఆర్వోవో జీవరత్నం, పంచాయతీ కార్యదర్శి మహేష్, దొడ్డవరంగ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వం ప్రతి వ్యక్తికి గుర్తింపు భద్రతకు భరోసా పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 27,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో జనసేన పార్టీ సభ్యత్వం ప్రతి వ్యక్తికి గుర్తింపుతో పాటు భద్రతను కూడా కల్పిస్తుందని, కొత్త తరం నాయకులను తీర్చిదిద్దే సంకల్పంతో పార్టీ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు, శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**

కేవలం 100 మంది సభ్యులతో ప్రారంభమైన జనసేన పార్టీ గత ఎన్నికల నాటికి ఆరు లక్షల సభ్యత్వాన్ని సాధించిందని, ఎన్నికల అనంతరం 12.5 లక్షల సభ్యులతో శక్తివంతమైన రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. ఈ ఏడాది మరింత ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా



ఉన్నాయని తెలిపారు, గత సంవత్సరం కంటే ఈసారి సభ్యత్వ రుసుమును రూ.100 తగ్గించి రూ.400గా నిర్ణయించినట్లు వెల్లడించారు.

ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రజలకు విశేష సేవలందిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు జనసేన సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు, అలాగే జనసేన సభ్యులకు భద్రత కల్పించాలనే లక్ష్యంతో పార్టీ ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పథకం ద్వారా వందలాది జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించామని చెప్పారు.

సభ్యత్వం ద్వారా వ్యక్తిగత గుర్తింపు, సామాజిక గౌరవం, అవసరమైన సమయంలో భద్రత లభిస్తుందని స్పష్టం చేశారు, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలను కూడా ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజకవర్గంలో 500 సభ్యత్వాలు నమోదు చేసిన వారికి రూ.50,000 మరియు 1000 సభ్యత్వాలు నమోదు చేసిన వారికి రూ.1,00,000 నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు,

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తోట రవి, మెట్ట బుచ్చిరాజు, అడప నాగరాజు, గుణపర్తి చిన్ని, మునిశెట్టి యుగంధర్, ఆదినారాయణ, మంత్రి గోపాలకృష్ణ, చల్లా కోటి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ రాధాకృష్ణతో పాటు ఏడు మండలాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్... ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మరియు బోర్డు డైరెక్టర్లు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 27,**

ఏపీ శాసనసభ, శాసనమండలి సభ్యులు కు రెండో విడత ఆట విడుపు పేరుతో నిర్వహించిన ఆటలు విజయవంతం అయ్యాయి, మీడియా న కూడా ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరవేసినందుకు కృతజ్ఞతలుచెబుతున్నాం.క్రీడారంగాన్నిప్రోత్సహించేలా ప్రజాప్రతినిధులు ఆటలపోటీలకు కవరేజి ఇచ్చినందుకుధన్యవాదాలు స్పీకర్ అయ్యన్నపాత్రుడు మమ్మలను పిలిచి ఆలోచన చెప్పారు, 2025 కన్నా..ఈ యేడాది చాలా ఘనంగా ఆటల పోటీలు జరిగాయి, మంత్రులు, ఎమ్మెల్యే లు ప్రొఫెషనల్ క్రీడాకారుల్లా ఆడారు, కబడ్డీ లో పలువరు గాయపడినా లెక్క చేయకుండా పాల్గొన్నారు, పరుగు పందెంలో బుచ్చయ్య చౌదరి వంటి వాళ్ళు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం క్రీడలు అన్నాక గెలుపు, ఓటమిలు, దెబ్బలు సహజం ఈ క్రీడా పోటీలు తల్లిదండ్రులు కు, నేటి యువతకు ఒక స్పూర్తి గా నిలిచాయి, ముగ్గురు వైసిపి ఎమ్మెల్సీలు



కుడా ఈ పోటీల్లో పాల్గొన్నారు.వైసిపి ఎమ్మెల్యే లు కూడా వచ్చి ఆడి ఉంటే బాగుండేది, జగన్మోహన్ రెడ్డి, ఆయన టీం కూడా వచ్చి ఆడి ఉంటే ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లేది, క్రీడలను ప్రోత్సహిస్తామని ప్రకటనలు చేయకుండా కూటమి సభ్యులు పాల్గొని అందరకీ ఆదర్శం గా నిలిచారు, ఇదే ఉత్తేజం తో వారి వారి నియోజక వర్గాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులు ను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు.ఈ యేడాది కూడా ప్రజాప్రతినిధులుఅందరూఅద్భుతంగాఆడారు.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ అయితే దాయాదుల పోరు ను మించి ఆసక్తి కలిగించింది, నాదెండ్ల మనోహర్ టీం, అచ్చెంనాయుడు టీంలు అద్భుతమైన ప్రదర్శన తో ఆకట్టుకున్నాయి.వరుసగా రెండేళ్ళు నాదెండ్ల మనోహర్ టీం విజయం సాధించింది.సుభాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, సుందరపు విజయ్ కుమార్ లు ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచారు, మొత్తం 13 అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తాం, డెబ్బై యేళ్ల వయసులో కామినేని శ్రీనివాసరావు కబడ్డి విజేత గా నిలిచారు.ఓవరాల్ గా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ లో రఘురామకృష్ణరాజు టీం గెలుపొందింది, క్యారమ్ లో మంత్రి సుభాష్ విజేత గా నిలిచారు.గద్దె రామ్మోహన్ వివిధ క్రీడాంశాల్లో మొదటి స్థానం సంపాదించారు.

శాప్ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడా పోటీలును అద్భుతంగా నిర్వహించారు.

# స్థానిక సంస్థలు ఎన్నికల్లో బి సి లకు 45 శాతం వాట ఇవ్వాలి, బి సి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 27,**

స్థానిక సంస్థల్లో బీసీలకు 45 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 45% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల .దుర్గారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

స్థానిక బీసీ సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యవస్థ ఏర్పడిన నాటినుండి బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు.

రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి కొందరు కోర్టుల ద్వారా అడ్డుకుంటున్నారని తెలిపారు..




ఇప్పటివరకు ఉన్న 34 శాతాన్ని 24% చేసేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు... రిజర్వేషన్లు సంబంధం లేకుండా అన్ని రాజకీయ పార్టీలు 45 శాతం బీసీలకు ఇవ్వాలని అన్నారు.. ఇటీవల బీసీలపై దేశవ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగా జాతీయస్థాయిలో బీసీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీ సభ్యులను నియమించడం జరిగింది.. ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా వేసం రంగా సుబ్బారావు. మండల అధ్యక్షులుగా జవ్వాది శ్రీను. కార్యదర్శిగా అలమండ కామేశ్వరరావు. ఉపాధ్యక్షులుగా బొక్క నరేంద్ర. నియోజకవర్గ కార్యదర్శిగా అంగడాల గంగాధరం. పట్టణ అధ్యక్షులుగా బొలిశెట్టి సూర్యచంద్రరావు.. పట్టణ ప్రధాన కార్యదర్శిగా దాస రోజు జయ శేఖర్.. ఉపాధ్యక్షులుగా పంది శ్రీను నియమించడం జరిగింది... ఈ కార్యక్రమంలో బి సి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటికిన రమేష్ ఎం ఆర్ వి సత్యనారాయణ.. గొలిశెట్టి సత్యనారాయణ .. అంగడాల రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.

**మైలవరం ఫిబ్రవరి 27**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి. అశోక్)**

విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామ వాస్తవ్యులు వేముల రంగారావు , భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు రాకేష్, పున్వితల వివాహ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం వారి నివాసంలో ప్రత్యేకంగా వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాదునూతనవధూవరులనుఆశీర్వదించి, వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే జూలకంటి పర్యటన..!



జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 27

పట్టణ పరిధిలోని వినాయకుని గుట్ట 28 వ వార్డులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పర్యటించనున్నారు. ముందుగా స్థానికంగా ఉన్న అర్హులకు సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తారు. అనంతరం 28, 29 వార్డులలో ఇటీవల రూ. 2 కోట్ల 48 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన పరిశీలిస్తారు. అలానే నిర్మాణ దశలో ఉన్న రోడ్లను సమీక్షిస్తారని శుక్రవారం శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# తలశీల రఘురాం ను పరామర్శించిన తిరుపతి రావు



మైలవరం ఫిబ్రవరి 27: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

ఏపీ శాసనమండలి సభ్యులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డిప్రోగ్రామ్స్ కో.ఆర్డినేటర్ తలశిల రఘురాం తండ్రి కీ"శే తలశిల చంద్రశేఖర ఈటీవల కాలంలో కాలం చెందినారు ,గొల్లపుడి లోని వారి నివాసంలో తలశిల రఘురాం ను పరమర్శించినారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు , ఉమ్మడి కృష్ణా జిల్లా కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి , పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త కైలే అనిల్ ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు , సెంట్రల్ నియోజకవర్గల పార్లమెంట్ పరిశీలకులు సర్నాల తిరుపతిరావు గారు కీ"శే తలశిల చంద్రశేఖర రావు చిత్రపటానికి నివాళులర్పించారు.

# వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తాం
# మండల పరిషత్ అధ్యక్షులు రామారావు



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 27,

వేసవికాలంలో మండలంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తాం మంచినీటి బోర్లు త్వరితగతిన రిపేరు చేపిస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు గంజి మాల రామారావు పేర్కొన్నారు

కొయ్యలగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మండలంలోని అందరు అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు పశు వులకు మరియు మనుషులకు నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ పేర్కొన్నారు అనంతరం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

# మండల పరిషత్ కార్యాలయంలో
# జ్యోతిరావు పూలే అబ్దుల్ కలాం విగ్రహాలు ఆవిష్కరణ




జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 27,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీజే అబ్దుల్ కలాం, జ్యోతిరావు పూలే విగ్రహాలను శుక్రవారం రాష్ట్ర ఎస్టీ సెల్ నెంబర్ కాకి లక్ష్మి, ఎంపీడీవో కిరణ్ కుమార్ తో కలిసి , ఎంపీపీ గంజిమల రామారావు,ఎంపీటీసీసభ్యులు,సర్పంచులుఆవిష్కరించారు. దేశ నాయకుల విగ్రహాలను కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పేర్కొన్నారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకి లక్ష్మీ మాట్లాడుతూ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం ప్రారంభించిన వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ.





జి కొండూరు ఫిబ్రవరి 27: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

జి కొండూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొడి చెత్త సేకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథం నేడు ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ బి.వి రామకృష్ణ నాయక్ . వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, స్వర్ణ గ్రామముల సిబ్బంది పాల్గొనుట జరిగినది.

# తుమ్మలచెరువులో ఉచిత మెడికల్ క్యాంప్






తుమ్మలచెరువు ఫిబ్రవరి 27 (జన సముద్రం న్యూస్)

మార్కాపురం జిల్లా, తర్లపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డెంటల్, గైనకాలజీ, జనరల్ మరియు ఇతర విభాగాల్లో సేవలందించగా, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ బృందం కంటి పరీక్షలు నిర్వహించింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన శిబిరంలో 242 మంది రోగులకు ఉచిత ఓపీ, రక్తపరీక్షలు, మందులు అందజేశారు.

శిబిరం అనంతరం వైద్యులను డాక్టర్ మహబూబ్ వలి సత్కరించి,సహకరించిన ఆసుపత్రుల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం తన లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఆయన పేర్కొన్నారు.

# ఒంటిమిట్టలో విద్యార్థులకు చట్టాలు జీవన విలువలపై సమగ్ర అవగాహన
# శ్రీ సాయి భారతి హై స్కూల్లో ఎస్ఐ శ్రీనివాసులు మార్గదర్శనం





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27:

నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని, చిన్న వయసులోనే క్రమశిక్షణచట్టాలపై అవగాహనజీవన విలువలను అలవరచుకుంటేనే భవిష్యత్తు బలంగా నిలుస్తుందని ఒంటిమిట్ట సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక శ్రీ సాయి భారతి హై స్కూల్లో విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు చట్టపరమైన విషయాలు, వ్యక్తిత్వ వికాసం, లక్ష్యసాధన వంటి అంశాలపై సమగ్రంగా మార్గనిర్దేశనం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి, ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**..మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధం**

ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఇటీవల మైనర్లు బైకులు నడపడం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. "లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టపరంగా నేరం. మైనర్లు వాహనం నడిపితే కేసులు నమోదు చేయాల్సి వస్తుంది. ఒక ప్రమాదం జరిగితే కుటుంబాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కాబట్టి విద్యార్థులు చట్టాలను గౌరవించాలి" అని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

**...సమాజంలో మంచిగా మెలగాలి**

"మీరు చేసే ప్రతి పని, ప్రతి ప్రవర్తనను సమాజం గమనిస్తుంది. మంచి పేరు సంపాదించడం కష్టం, చెడు పేరు రావడం సులభం. కాబట్టి మంచి ఆలోచనలు, మంచి స్నేహాలు, మంచి అలవాట్లు పెంచుకోండి" అని విద్యార్థులకు సూచించారు.

తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పాఠశాల దశే జీవితానికి పునాది**

పాఠశాల రోజులను 'డైమండ్ రోజులు'గా అభివర్ణిస్తూ, ముఖ్యంగా 9వ, 10వ తరగతులు జీవితాన్ని మలుపుతిప్పే దశలని పేర్కొన్నారు. "ఈ రెండు సంవత్సరాల్లో తీసుకునే నిర్ణయాలు మీ భవిష్యత్తు దిశను నిర్ణయిస్తాయి. సరిదిద్దుకునే అవకాశాలు ఈ దశలో ఎక్కువగా ఉంటాయి. కాబట్టి సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యంతో చదవాలి" అని సూచించారు.

చదువు,క్రీడలు రెండూ అవసరం

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు. "స్పోర్ట్స్ మనలో ఓడినా గెలవాలనే తపనను పెంచుతాయి. జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, సహనం, పట్టుదల ఇవన్నీ క్రీడల ద్వారా వస్తాయి" అని వివరించారు. మొబైల్ ఫోన్లనుఅవసరమైనంత మాత్రమే ఉపయోగించాలని, ఎక్కువగా వాడితే చదువుపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత

ప్రత్యేకంగా అమ్మాయిలు సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, ఫోటోలు అనవసరంగా పంచుకోవడం ప్రమాదకరమని తెలిపారు. "ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద సమస్యలకు దారి తీస్తుంది. తెలియని వ్యక్తులతో పరిచయాల్లో అప్రమత్తంగా ఉండాలి" అని అన్నారు.

**కష్టానికి ప్రత్యామ్నాయం లేదు**

"కష్టపడకుండా ఏదీ సాధ్యం కాదు. విజయం ఒక్కరోజులో రాదు. క్రమబద్ధమైన ప్రణాళిక, పట్టుదల, శ్రమ ఇవే విజయానికి మూలాలు. కష్టాన్ని నమ్మండి, కష్టాన్ని ఇష్టపడండి" అని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ప్లానింగ్ ప్రకారం చదివితే పదో తరగతిలో మంచి మార్కులు సాధించగలుగుతారని నమ్మకం వ్యక్తం చేశారు.

కార్యక్రమం ముగింపులో విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు ఎస్ఐ సమాధానాలు ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

# బిజెపి సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27:

బిజెపి సభ్యత్వ నమోదును ఒంటిమిట్ట మండల ప్రజలు జయప్రదం చేయాలని ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు పిలుపునిస్తూ బహిరంగ లేఖ రాశారు.

నమస్కారం!

ప్రియమైన ఒంటిమిట్ట మండలగ్రామవాసులారా, పెద్దలారా, యువతీయువకులారా, మహిళలారా!

ఈరోజు మీ మధ్య నిలబడి మాట్లాడుతున్నందుకు నాకు చాలా సంతోషం. మన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో అమలు చేస్తున్న అద్భుతమైన సంక్షేమ పథకాలు మన గ్రామాలను పూర్తిగా మార్చేశాయి ఇంకా మారుస్తున్నాయి , మన యువతను శక్తివంతం చేస్తున్నాయి. ఈ పథకాల లాభాలను మీకు వివరించి, మీరందరూ బీజేపీలో చేరి, ఈ పాలసీలను గ్రామంలోని ప్రతి ఇంటికీ చేర్చి, పార్టీని బలపరచాలని ఈ సమావేశంలో చెప్పడానికి వచ్చాను.

ముందుగా గ్రామ స్థాయిలో ఈ పథకాలు ఎలా పని చేస్తున్నాయో చూద్దాం:

- ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన: మన గ్రామాలకు అనుసంధాన రహదారులు నిర్మించారు. ఇప్పుడు రైతులు పంటలు సులభంగా మార్కెట్‌కు తీసుకెళ్లగలుగుతున్నారు. వ్యాపారం పెరిగి, గ్రామ ఆర్థిక వ్యవస్థ బలపడుతోంది.
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ): లక్షలాది కుటుంబాలు పక్కా ఇళ్లు పొందాయి. కచ్చా గుడిసెల నుంచి ఆధునిక ఇళ్లకు మారాయి. ప్రతి



కుటుంబం గర్వంగా "నా సొంత ఇల్లు" అని చెప్పుకుంటోంది.

- స్వచ్ఛ భారత్ మిషన్: గ్రామాలు శుభ్రంగా మారాయి. ప్రతి ఇంటికీ టాయిలెట్ వచ్చింది. ముఖ్యంగా మహిళలు, బాలికలు సమస్యలు లేకుండా జీవితం సాగిస్తున్నారు.
- జల్ జీవన్ మిషన్: ప్రతి ఇంటికీ నాళం ద్వారా మంచి తాగునీరు అందుతోంది. వ్యాధులు తగ్గి, కుటుంబాలు ఆరోగ్యంగా ఉన్నాయి.
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి: రైతు కుటుంబాలకు సంవత్సరానికి ₹6,000 డైరెక్ట్ బ్యాంకు ఖాతాలో వస్తోంది. వ్యవసాయ ఖర్చులు తీరుతున్నాయి.
- ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన: మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు. అడవుల్లో కట్టెలు కోయడం తగ్గి, పొగతో బాధపడకుండా ఆరోగ్యం కాపాడుకుంటున్నారు.

ఇక మన యువతకు ఎంతో ప్రయోజనం కల్పిస్తున్నాయి ఈ పథకాలు:

- ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎం కేవీవై): యువకులకు ఉచిత స్కిల్ శిక్షణ. ఇది ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది.
- ముద్రా యోజన: చిన్న వ్యాపారాలకు సులభ రుణాలు. మన యువకులు తమ ఆలోచనలను వ్యాపారాలుగా మార్చుకుని స్వయం ఉపాధి పొందుతున్నారు.
- స్టార్టప్ ఇండియా: కొత్త ఆలోచనలు ఉన్న యువతకు ఫండింగ్, మార్గదర్శకత్వం అందుతోంది.
- డిజిటల్ ఇండియా: గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ సేవలు వచ్చాయి. యువకులు ఆన్‌లైన్ చదువులు, ఈ-కామర్స్, ఆన్‌లైన్ ఉద్యోగాలు చేస్తున్నారు.
- ఆయుష్మాన్ భారత్: పేదలకు 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా. యువత కుటుంబాలు ఆరోగ్య సమస్యలతో ఆర్థిక భారం లేకుండా ఉన్నారు.

స్నేహితులారా! ఇవి కేవలం పథకాలు కాదు మన గ్రామాల అభివృద్ధి, మన యువత భవిష్యత్తు. మోదీ గారి నాయకత్వంలో మనం "ఆత్మనిర్భర్ భారత్", "వికసిత్ భారత్ 2047" లక్ష్యం సాధిస్తున్నాం.

కాబట్టి ఈరోజే నిర్ణయం తీసుకోండి!

బీజేపీలో చేరండి!

పార్టీ సభ్యత్వం తీసుకోండి. ఈ పథకాల లాభాలను ప్రతి ఇంటికీ చేర్చండి. గ్రామ సమావేశాల్లో చర్చించండి, యువతను, మహిళలను, రైతులను ఆకర్షించండి. మనం అందరం కలిసి మన గ్రామాన్ని, మన దేశాన్ని గర్వంగా నిలబెడదాం!

ధన్యవాదాలు!

జై హింద్! భారత్ మాతా కీ జై! వందే మాతరం!

# పదవికే వన్నె తెచ్చే నాయకుడు ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాల కోటయ్య :

**- ఎంపీ కేశినేని శివనాథ్**
**- ఘనంగా ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు నూతన కార్యాలయం ప్రారంభోత్సవం**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**






విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్

ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు నూతన కార్యాలయం విజయవాడ ఎన్టీఆర్ అడ్మిన్ భవన్ ఎరైవల్ బ్లాక్ (బస్ స్టాండ్) 4వ ఫ్లోర్ లో శుక్రవారం ప్రారంభం అయ్యింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ బాలకోటయ్య ను, డైరెక్టర్ లను ఎంపీ శివనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చైర్మన్ బాలకోటయ్య కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందిస్తూ సత్కరించారు. అనంతరంఎంపీకేశినేనిశివనాథ్(చిన్ని)మాట్లాడుతూ.. . నిస్వార్థ పరుడైన ప్రజా సేవకుడు పోతుల బాల కోటయ్య .ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా పదవీ బాధ్యతలు నిర్వహించటం ఎంతో సంతోషంగా వుందన్నారు.. నిరంతరం ప్రజా సేవకుడిగా ఏ పదవీ ఆశించకుండా పనిచేసిన పోతుల బాలకోటయ్య కు సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా పదవి రావడం... ఆ పదవికే వన్నె చేకూరి నట్లుగా భావిస్తున్నన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దగ్గర సైతం బాలకోటయ్య చేసిన మహత్తర ప్రతిపాదన చర్చకు వచ్చిందన్నారు. బాలకోటయ్య చెప్పిన విధంగా అన్ని సంక్షేమ హాస్టల్స్ కు భారత రాజ్యంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ నివాసం పేరు రాజగృహ పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సానుకూలంగా స్పందించారన్నారు. డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం పాటుపడే వ్యక్తులంగా పోతుల బాలకోటయ్య ఇచ్చిన సూచనలను అమలు చేసేందుకు కృషి చేస్తామని ఎంపీ శివనాథ్ తెలిపారు.

చైర్మన్ పోతుల బాలకోటయ్య మాట్లాడుతూ....ఎంపీ కేశినేని చిన్ని సహకారంతో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా శాఖ అభ్యున్నతికి పాటుబడతా అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాపై ఉంచిన నమ్మకానికి అణుగుణంగా పనిచేస్తా...అని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్ ల స్థితిగతులు బాగోగులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరంగా నివేదిక ఇవ్వడం జరిగిందని, వసతి గృహాలకు రాజగృహ పేరు పెట్టేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ గారు, ఉపాధ్యక్షుడు రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు గూడపాటి పద్మ శేఖర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు జీవీ నరసింహారావు పాల్గొన్నారు.

# ఉద్యమి స్ఫూర్తితో జనసేన సభ్యత్వాల నమోదును విజయవంతం చేయండి .

## విజయవాడ పార్లమెంటు ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ పిలుపు.

మైలవరం, ఫిబ్రవరి 27:
జనసముద్రం న్యూస్ ప్రతినిధి:(జి అశోక్)





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఉద్యమి స్ఫూర్తితో జనసేన సభ్యత్వాలు నమోదును విజయవంతం చేయాలని నరసాపురం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పరిశీలకులు బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు స్థానిక బోసుబొమ్మ సెంటర్లో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. గతంలో 50 వేల పైబడి సభ్యత్వాలు ఉన్నాయని ప్రస్తుతం లక్ష యాభై వేలకు పైబడి సభ్యత్వ నమోదును చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు

ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ పార్టీ చేయని విధంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జన సైనికునికి ప్రమాదం ఏర్పడితే బీమా సదుపాయాన్ని తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కల్పించినట్లు ఆయన వెల్లడించారు. పవన్ కళ్యాణ్ చొరవతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని నూటికి నూరు శాతం ఫలితాలను గత అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

జనసేన పార్టీ జనసైనికులు వీర మహిళలు స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. అదే స్ఫూర్తితో రాబోయే రోజులలో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుతో జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టినట్లు తెలిపారు.

ఈ ఉద్యమంలో ప్రతి జన సైనికుడు, వీర మహిళ చురుకుగా పాల్గొని ఎక్కడికక్కడ సభ్యత్వ నమోదును సేకరించి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి అక్కల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మైలవరం ఏఎంసి చైర్మన్ పోనకళ్ళ నవ్యశ్రీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సీలం బ్రహ్మయ్య, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియ శెట్టి శ్రీకాంత్, మైలవరం పట్టణ అధ్యక్షులుగజరావుశ్రీనివాసరావుతదితరులుపాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్ కు తీవ్ర గాయాలు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని హైవేపై పడిపోయిన పాస్టర్..కేజీహెచ్ ఐసీయూలో చికిత్స.

జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.ఫిబ్రవరి27

అల్లూరి జిల్లా కొయ్యురు మండలంలోని చింతలపూడి సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక క్రైస్తవ బోధకుడు తీవ్రంగా గాయపడ్డారు.గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బాధితుడి పరిస్థితి విషమంగా ఉంది.ప్రస్తుతం ఆయన విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొయ్యూరు మండలం గుడ్లపల్లి గ్రామానికి చెందిన బోండ్ల మోషే (60) అలియాస్ వెంకటస్వామికొయ్యూరులో నివాసం ఉంటూ,క్రైస్తవ బోధకుడిగా సేవలు అందిస్తున్నారు.గురువారం



రాత్రి 9 గంటల సమయంలో ఆయన తన స్కూటీపై కేడిపేట నుండి కొయ్యూరు వైపు వస్తుండగా, చింతలపూడి సమీపంలో ఈ ప్రమాదం జరగగా,మోషే తలకు తీవ్ర గాయాలై రక్తపు మడుగులో హైవేపైనే పడిపోయారు.

అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి వెంటనే పోలీసులకుసమాచారం అందించి,108 అంబులెన్సు ద్వారా ఆయనను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నర్సీపట్నంలో ప్రథమ చికిత్స అందించినప్పటికీ,బాధితుడిపరిస్థితిఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్ (KGH) కు తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.సమాచారం అందుకున్న కొయ్యూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి,ఢీకొట్టిన వాహనాన్ని గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మోకిలాలో విషాదం స్కూల్ బస్సు టిప్పర్ ఢీ పలువురు విద్యార్థులకు గాయాలు






శంకర్ పల్లి,( జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27: )

శంకర్ పల్లి మండలంలోని మొకిలా గ్రామంలో శుక్రవారం ఉదయం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శంకర్ పల్లి లోని నారాయణ స్కూల్ కు చెందిన బస్సు ఒక టిప్పర్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులు గాయపడినట్లు సమాచారం.

**డ్రైవర్ కుమారుడే బస్సు నడిపాడా?...**

స్థానికుల కథనం ప్రకారం, సాధారణంగా బస్సు నడిపే డ్రైవర్ స్థానంలో శుక్రవారం రోజు అతని కుమారుడు వాహనం నడిపినట్లు తెలుస్తోంది. అనుభవం లేకపోవడం లేదా వేగ నియంత్రణలో లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదానికి డ్రైవర్ కుమారుడే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలింపు...**

ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన విద్యార్థులను సమీప ఆసుపత్రులకు తరలించారు. కొందరికి స్వల్ప గాయాలు కాగా, మరికొందరికి చికిత్స కొనసాగుతోంది. వైద్యులు ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

**పోలీసులు దర్యాప్తు...**

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవింగ్ లైసెన్స్, అనుమతులు, వాహనం ఫిట్‌నెస్, డ్రైవర్ అనుభవం వంటి అంశాలపై విచారణ చేపట్టినట్లు సమాచారం.

**తల్లిదండ్రుల్లో ఆందోళన...**

ఈ సంఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థుల భద్రతపై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్లనే నియమించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు రైతుబంధు వెంటనే విడుదల చేయాలి

## - బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27:

రైతులకు రైతుబంధు వెంటనే విడుదల చేయాలని సుజాత నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ యాసంగి వరి నాట్లు పూర్తయి రోజులు గడుస్తున్న కూడా, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు అనంతరం రైతుబంధు ఇస్తామని హడావిడిగా ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు మాట నిలబెట్టుకోలేదన్నారు. మొదట డిసెంబర్, ఆపై సంక్రాంతి ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధును వాయిదా వేస్తూ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని విమర్శించారు.

రైతు బంధు చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయరని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో రైతుల ఓట్ల కోసం ఒకసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి, ఆ తర్వాత సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనక రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశం లేదని ఆరోపించారు. రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా వాడుతున్నారని, రైతులు తెలంగాణ ప్రజానీకం భావిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పక్షపాతి అని



మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్

చెప్పుకునే ప్రభుత్వం, రైతులకు చేసిందేమీ లేదని, 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను కూడగట్టి పోరాటాలు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.



# విజయవాడ' వేదికగా కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ కు ఘన సన్మానం

## – ముఖ్య అతిధిగా హాజరైన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యాపార కేంద్రంగా బాసిల్లిన విజయవాడ వేదికగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రథమ మేయర్ గణేష్ కు ఘనసత్కారం లభించింది. దీనిలో భాగంగా గురువారం విజయవాడలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రథమ మేయర్ గా ఎన్నుకోబడిన మూడ్ గణేష్ ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్తను మేయర్ చేయగలిగిన సత్తా సీపీఐ పార్టీకే సాధ్యమని, నామీద నమ్మకంతో ఇంతటి పెద్ద బాధ్యతను ఉంచిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబాశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్తగూడెం కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి పదంలో తీసుకెళ్తానని అన్నారు. నాకు ఇంతటి ఘన సన్మానం చేసినటువంటి సీపీఐ విజయవాడ నగర సమితికి ధన్యవాదాలు తెలిపారు.

# చాపలమడు గు పంచాయతీ అభివృద్ధి అధికారి సస్పెన్షన్

పుల్లల చెరువు,ఫిబ్రవరి 28 జనసముద్రం న్యూస్.



ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు రుజువు కావడంతో మండలంలో ఒక గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి సస్పెన్షన్ కు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే.మండలంలోని చాపలమడుగు పంచాయతీ అభివృద్ధి అధికారి 15 వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులు 15లక్షల 75 వేల,12 రూపాయలు ను దుర్వినియోగం చేశారని మండల పరిషత్ డిప్యూటీ ఎంపిడివో మార్కాపురం డిఎల్పీఓ కు ఫిర్యాదు చేశారు.దీంతో డిఎల్పీఓ విచారణ చేసి 15లక్షల 75 వేల,12 రూపాయల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. చాపలమడు గు పిడివో నిధులు దుర్వినియోగం చేశారని రుజువు కావడంతో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ను సస్పెన్షన్ చేశారు.పిడివో ను సస్పెండ్ చేసినట్లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపిడివోకు ఆదేశాలు అందాయి.



# మద్దిరేవుల గ్రామం లో వీధి లైట్లు పునరుద్ధరణ

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి, జిఎంఆర్ కాలనీ, మార్లవాండ్లపల్లి, సోమలవాండ్లపల్లి, అప్పల రాజు గారి పల్లి, నెహ్రూ నగర్,రెడ్డివారిపల్లి, బిల్డింగ్ మాదిగ పల్లి, మాలపల్లి, ఎగువ మాదిగ పల్లి, దిగువ హరిజనవాడ ,కొత్త హరిజనవాడలలో శుక్రవారం వీధిలైట్లను రిపేరు పనులు, కొత్త. లైట్లు వేయడం జరిగింది. గ్రామంలో వీధి లైట్లు ను సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సెక్రటరీ రజనీష్ రెడ్డి దగ్గరుండి వేయించడం జరిగింది కాలిపోయిన లైట్లు వెలగడం, కొత్త లైట్లు అన్ని బిగించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు పూర్తి చేసిన మాచర్ల వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 27:



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన వెల్దుర్తి కి చెందిన ఎడవల్లి గురవయ్య (తండ్రి బాలయ్య, వయసు 76 సంవత్సరము లు) కొంతకాలంగా చిత్తు కాగితాలు ఏరుకుంటూ వెల్దుర్తి బస్టాండ్ సమీపంలోని చిన్న పూరి గుడిసెలో ఒక్కడే జీవనం సాగిస్తున్నాడు. 24 .02. 2026 మంగళవారం ఉదయం పూట అతని పూరి గుడిసెలోనే ఉరి వేసుకున్న విషయాన్ని గమనించిన వెల్దుర్తి విఆర్ఓ దుర్గా భవాని ఆ విషయాన్ని వెల్దుర్తి తాసిల్దార్ కు మరియు పోలీస్ స్టేషన్ వారికి తెలియజేశారు. అయితే ఈ విషయాన్ని పోలీసు వారు మూడు రోజుల నుంచి మీడియాకు తెలియజేసి వారి తాలూకు ఎవరైనా ఉన్నారా అనే విషయాన్ని ఎంక్వయిరీ చేశారు. కానీ మూడు రోజుల నుంచి ఎవరూ ముందుకు రాకపోవడంతో 26.02.2026 అనగా గురువారం మాచర్ల ప్రభుత్వాసుపత్రి లో పోస్ట్ మార్టం చేయించారు. కానీ ఆ అనాధ శవాన్ని మట్టి చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఈ విషయాన్ని స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి కి వెల్దుర్తి ఎస్ఐ మరియు వెల్దుర్తి తాసిల్దార్ తెలియజేసి అనాధ శవాన్ని మట్టి చేయవలసిందిగా రిక్వెస్ట్ చేశారు. వెంటనే మెట్టు గోవిందు రెడ్డి స్పందించి, వెల్దుర్తి ఎస్సై నుంచి రిక్వెస్ట్ లెటర్ తీసుకొని తమ సభ్యుల సహకారంతో ఆ శవాన్ని మట్టి చేశారు. ఈ విషయాలన్నీ గమనించిన వెల్దుర్తి వారు మరియు మాచర్ల పట్టణవాసులు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు మెట్టు గోవిందు రెడ్డి, కండ్లకుంట అంగన్వాడి టీచర్ సిహెచ్. రుక్మిణి, తాడూరి శ్రీనివాస చారి, మహిమా సిల్క్ షోరూం వెంకటేశ్వర్లు , పి.హరిబాబు, ఏం.పాపిరెడ్డి మాస్టార్, పాల కేంద్రం ప్రసాద్, అందుగుల చంద్రయ్య మాస్టారు, ఎలక్ట్రికల్ సాల్మన్ ఖాన్, టీచర్ గంద్రకోట శివ సుందర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త జింకల వెంకట కోటేశ్వరరావు కుటుంబానికి...

## ఆర్థిక సహాయం అందించిన టిడిపి నాయకులు


జనసముద్రంన్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 27:



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని టిడిపి కార్యకర్త జింకల వెంకట కోటేశ్వరరావు గుండెపోటుతో మరణించారు.

ఈ వార్త తెలుసుకున్న కారంపూడి టిడిపి నాయకులు వారు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వారి కుటుంబానికి టిడిపి నాయకులు 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు నాయకులకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు మునుగోటి సత్యం, చప్పిడి రాము మాజీ కోఆప్షన్ సభ్యులు మస్తాన్ జానీ, కారంపూడి టౌన్ టీడీపీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ ఆర్యవైశ్య టిడిపి నాయకులు ఎస్ పి ఆర్ కృష్ణ, బంకూరి పవన్ ,షేక్ మీరావలి, దాదా, బాజీ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ,బి కొత్తకోటలో పగటిదొంగలు..!



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 27 ఫిబ్రవరి :-

బి.కొత్తకోట ఇందిరమ్మ కాలనీలో కొత్తరకం దోపిడీ దొంగతనాలు బయటపడ్డాయి. ఈరోజు ఉదయం ఇందిరమ్మ కాలనీలో ఓ ముసలావిడ మెడలో 45 గ్రాముల సుమారు బంగారు చూసి దొంగల ముఠా మేము ప్రభుత్వం తరపున పెన్షన్దారులకు ఫోటో తీయడానికి వచ్చామని చెప్పి నీ మెడలో గొలుసు ఉంటే సావుకారులని పెన్షన్ పోతుందని మెడలో ఉండే నగలు పక్కన తీసి పెట్టు ఫోటో తీసుకుంటామని మాయమాటలు చెప్పి 45 గ్రాములు బంగారం తో దొంగల ముఠా పరారయ్యారు. తరువాత బి కొత్తకోట బైపాస్ రోడ్ లో ఇద్దరు మహిళలు కనపడడంతో వాళ్లకు ఇదే తరహా మోసం చేయాలని చూడగా విషయం పసిగట్టిన మహిళలు అప్రమత్తమై కేకలు వేయడంతో దొంగలు పరారయ్యారు.

# నేత్రపర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 27 ద్వారకాతిరుమల.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ఏకాదశి సందర్భంగా శుక్రవారం రాత్రి క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లు ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు.

# జాగ్రృతి ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు

- కవితమ్మ కడిగిన ముత్యం
- కేంద్ర బిజెపి రాష్ట్ర బీఆర్ఎస్ నేతలకు భారీ ఎదురు దెబ్బ.
- డిల్లీ లిక్కర్ స్కామ్ ఫేక్ అని తేల్చిన రౌజ్ ఎవెన్యూ కోర్టు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత కడిగిన ముత్యంలా బయటకు వచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్ స్కాం కేసులో కల్వకుంట్ల కవిత, కేజ్రీవాల్, మనీష్ సిసోసిడా సహా అందరికీ క్లీన్ చిట్ ఇచ్చిన కోర్టు.
లిక్కర్ పాలసీ లో ఎలాంటి స్కాం లేదని, కవితమ్మ మీద మిగతా నేతల మీద మోపిన అభియోగాలన్నీ ఆధార రహితమని స్పష్టంచేసిన కోర్టు. ఎలాంటి ఆధారాలు లేకుండా హడావుడి చేసి బొక్కబోర్ల పడ్డ సీబీఐ. ఇదే కేసులో గతంలో మాజీ ముఖ్యమమంత్రి కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేసిన సిబిఐ. కవితకు క్లీన్ చిట్ లభించడంతో ఇన్నాళ్ళూ తప్పుడు ప్రచారం చేసిన నేతలకు గట్టిగా షాక్ తగిలినట్లయింది.
మొత్తానికిసొంత పార్టీ స్థాపించడానికి సిద్ధమవుతున్న తరుణంలో కవితకు రాజకీయంగా ఎంతో కలిసివచ్చే విషయం. దీంతో శుక్రవారం కల్వకుంట్ల కవిత మీద సిబిఐ పెట్టిన, అక్రమ కేసులను కొట్టివేస్తూ ఢిల్లీలోని రౌస్ రెవెన్యూ కోర్టు సంచలన తీర్పు, వెల్లడించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో, జాగృతి ఆధ్వర్యంలో సంబరాలు



ఢిల్లీలో మిఠాయిలు పంచుతూ సంబరాల్లో జాగృతి కార్యకర్తలు


జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఫ్లెక్సీతో సంబరాల్లో కార్యకర్తలు

జరుగుతున్న తరుణంలో, దేశ రాజధాని ఢిల్లీలో కూడా తెలంగాణ భవన్లో డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ అమరవీరుల స్థూపం సాక్షిగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి వీరన్న ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ, జై తెలంగాణ, జై జాగృతి, కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు , చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

# నూతన రామాలయానికి విరాళాలు అందజేసిన గ్రామస్తులు.







**ఏలూరు జిల్లా,టి నరసాపురం ఫిబ్రవరి 28:- జనసముద్రం న్యూస్**

ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం, వీరభద్రవరం గ్రామంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ సీతారాముల లక్ష్మణుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఈ యొక్క కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు వచ్చి తిలకించారు. అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు అయినటువంటి రాచగొర్ల రాంబాబు, లక్ష్మీకాంతం దంపతులు రామాలయానికి 72,000 వేల రూపాయల విలువగల వెండి శతగోపురాన్ని ఆలయానికి బహూకరించారు. వీరభద్రవరం గ్రామానికి చెందిన నూతన రామాలయం నిర్మాణానికి చింతపల్లి సిద్దిరాజు, భూలక్ష్మి దంపతుల కుమారుడు ప్రసాద్, నూతన రామాలయానికి దాదాపులక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన స్వర్ణ వెంకట్రావు, ధనలక్ష్మి దంపతులు దాదాపు లక్ష రూపాయలు విరాళంగా రామాలయానికి అందజేశారు.

**ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ**

ఈ యొక్క కార్యక్రమం వీరభద్రవరం గ్రామంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని గ్రామస్తులు గ్రామ పెద్దలు తెలియజేశారు.
ఈ రామ మందిరం నిర్మాణానికి సహకరించిన గ్రామస్తులు అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకున్నారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

**నెల్లూరు, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27:**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో





నిర్విరామంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నాం, పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం .టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన వినతులలో ఇప్పటికే 27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. శరవేగం పనులు సాగుతున్నాయి, అతి త్వరలోనే వాటిని ప్రారంభించనున్నాము. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

# ఆరోగ్యమే మహాభాగ్యం“ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27: జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి, శ్రీనివాసరావు**

జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరంలో అ నుమంచిపల్లి గ్రామంలో గత పది రోజుల క్రితం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటిలోపములను గుర్తించిన 245 మందికి జయప్రద ఫౌండేషన్ చైర్మన్ శ్రీ తొండపు దశరథ జనార్ధన్ చే కళ్ళజోడు ల పంపిణీ కార్యక్రమం గత రాత్రి నిర్వహించడమైనది.

**ఈ కార్యక్రమంలో జనార్ధన్ మాట్లాడుతూ**

ఈ ప్రాంత ప్రజల కొరకు నన్ను ఇంత వానిగా చేసిన దానికి నేను మీ అందరి రుణం తీర్చుకునే దానిలో భాగంగా ఫౌండేషన్ను స్థాపించి ఈ ప్రాంత ప్రజలందరూ సుఖంగా ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని ఉద్దేశంతో అన్ని అవయవాల్లో నేత్రం మిన్న అనుకుని ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా





మీ అందరికీ సేవచేసే భాగ్యం కలిగినందుకు నేను చాలా ఆనంద పడుతున్నానని, మీరందరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మీ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఈ ప్రాంత ప్రజలతోగత 40 సంవత్సరాలు నుండి నాకు ఎంతో అనుబంధం ఉన్నదని మీ అందరి సహకారంతో నేను ఇంత వాడిని అయ్యానని అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తి నేడు మనముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు నేపథ్యంలో నేను పనిచేస్తూ మీ అందరి కోసం మీ ఆరోగ్యం కోసం ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని,మీ అందరూ మేము నిర్వహించే జయప్రదఫౌండేషన్వైద్యశిబిరాలనుఉపయోగించుకొని మీ ఆరోగ్యం బాగు చేసుకోవాలని కోరి ఉన్నారు.

# కొండగట్టు అంజన్న తలనీలాలకు రూ. 4.44 కోట్ల భారీ ఆదాయం

**జగిత్యాల జిల్లా ,జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27:**

జగిత్యాల జిల్లా మల్లియల్ మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో భక్తులు సమర్పించిన తలనీలాలకు భారీగా ఆదాయం సమకూరింది ఆలయ ఈవో శ్రీకాంతరావు కార్యాలయంలో గురువారం నిర్వహించిన బహిరంగ వేలంలో మొదట రాజా ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు రూ.2.70కోట్లకు పాడారు.
చివరగా పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన ఇండియన్ హ్యూమన్ హెయిర్ సంస్థ రూ. 4.44 కోట్లకుదక్కించుకోవడం విశేషం. కాగా, మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన ఈ వేలం పాట రాత్రి 10 గంటల వరకు ఆధ్యాంతం ఉత్కంఠ భరితంగా కొనసాగింది.




# వేల్పుగొండ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 27: టెక్మాల్**

మండల పరదిలోని వేల్పుగొండ ఎంపీయుపిఎస్ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కగా విద్యా బోధన చేశారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓగా,హిందూజ, ప్రధానోపాధ్యాయులుగా నితీష్ కుమార్, పీటిగా వర్షిత్, ఉపాధ్యాయులుగా మహేష్, శ్రవణ్ కుమార్,వివేక్,కిరణ్ కుమార్, మమత, అఖిల,వ్యవహరించారు. పాఠశాల విద్యార్థి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన చెప్పారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సుధాకర్, ఉపాధ్యాయులు, సంతోష్, సంతోష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27: డిండి :-**



పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ‘ఇందిరమ్మ ఇళ్ల‘ పథకాన్ని చేపట్టిందని బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.శుక్రవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో ఆయన లబ్ధిదారురాలు ఎండపల్లి లలితమ్మ-శ్రీనయ్య దంపతుల ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం గృహప్రవేశంతో ప్రారంభించారు.

**ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ**

అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,పేదప్రజల సొంతింటి కల కోసం ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారురాలు లలితమ్మను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, వావిళ్ళ సలయ్య,మాజీ ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, కలీం,శ్రీనివాస్ గౌడ్,ఉమర్, ఖయ్యూం,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటన వివరాలు




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 27:**

మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటన వివరాలలో భాగంగా మార్చి 1 ఆదివారం ఉదయం 9 గంటలకు వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే “సీఎం రిలీఫ్ ఫండ్“ చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరగనున్న “ప్రజాదర్బార్“ కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది.

# నారా లోకేష్ ఆత్మీయ ఆతిథ్యానికి హాజరైన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 27;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కుమారుడు, సతీమణి శోభారాణి లు గురువారం అమరావతి లో విద్య ఐటి శాఖామంత్రి ఇచ్చిన ఆత్మీయ ఆతిథ్యానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శ్రీ సాంబ దక్షిణామూర్తి చిత్రపటాన్ని నారా లోకేష్ బాబు కి అందించారు.

# రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, సుజాత దంపతుల చేతుల మీదుగా శ్రీ శ్రీ సీతారామ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం





**ఏలూరు జిల్లా, టి నరసాపురం ఫిబ్రవరి 28:-జనసముద్రం న్యూస్**

ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం, వీరభద్రవరం గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ సీతారాముల ఆంజనేయస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, సుజాత దంపతుల చేతులమీదుగా ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేళ తాళాలతో, హోమాలతో పూజా కార్యక్రమం శాంతి కళ్యాణం జరిపించారు. ధ్వజస్తంభ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న చుట్టుపక్కల గ్రామ ప్రజలు వచ్చి ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారని ఆయన తెలియజేశారు. వేద పండితులచే చండీ హోమాలు మేళ తాళాలతో వేలాదిమది మంది భక్తులు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఎంతో కన్నుల పండుగ ఈ యొక్క కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు అందరూ కూడా వచ్చి ఈ యొక్క విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram